




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

గురువారం 26 జూన్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8




# అంతా.. మీ ఇష్టమేనా?

- ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ఎందుకు ఆపుతున్నారు..
- పాత ఫీజులతో ఇవ్వాలన్నా.. లెక్క చేయరెందుకు?
- ఉన్నత విద్యామండలితో పంచాయితీ ఏంటి.. వాళ్లూ.. మీరూ కూర్చొని మాట్లాడుకోండి
- విద్యాశాఖ, సాంకేతిక విద్య అధికారులపై సీఎం మండిపాటు
- ప్రభుత్వ బడులను అదనపు కలెక్టర్లు సందర్శించాలి : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్

ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌కు అధికారులే అడ్డు పడుతున్న తీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. అధికారుల సమన్వయలోపంతో ప్రభుత్వం ఇరకాటంలో పడుతోందని ఆయన అన్నట్టు సమాచారం. అసలు ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌ను ఎందుకు ఆపుతున్నారో చెప్పా లని అధికారులను నిలదీసినట్టు తెలిసింది. విద్యాశాఖ ఉన్నతాధికారులతో సీఎం బుధవారం సమీక్షించారు. ముఖ్యంగా సాంకేతిక విద్యామండలి, విద్యాశాఖ ముఖ్య అధికారుల పనితీరుపైనే సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా అధికారుల మధ్య కొనసాగుతున్న కోల్డ్‌వార్‌పై సీఎం సీరియస్ అవ్వడంపై అధికారవర్గాల్లో చర్చ జరుగుతోంది. విశ్వసనీయంగా తెలిసిన ప్రకారం... సమావేశంవివరాలు ఇలా ఉన్నాయి. పాత ఫీజులతోనే కౌన్సెలింగ్ చేపట్టాలని గతంలో ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. దీనిని దృష్టిలో ఉంచుకునే ఉన్నత విద్యామండలి త్వరలో కౌన్సెలింగ్ చేపడతామని వెల్లడించింది. ఈ నేపథ్యంలో సాంకేతిక, ఉన్నతవిద్య అధికారులు అడ్డుపడటం వివాదానికి కారణమైంది. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి సమావేశంలో ప్రధానంగా ప్రస్తావించినట్టు తెలిసింది. ఉన్నత విద్యామండలి నేతృత్వంలో ఇప్పటి - మిగతా2లో



## కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖైదు

- 1975లో ఎమర్జెన్సీ విధింపుపై ప్రధానమంత్రి మోదీ ధ్వజం
- 1975లో విధించిన ఆత్యయిక పరిస్థితి ఓ చీకటి అధ్యాయం
- రాజ్యాంగ స్ఫూర్తి ఉల్లంఘనకు గురైన తీరును భారతీయులెవరూ విస్మరించలేరు



## 'బనకచర్ల'ను చట్టపరంగా అడ్డుకుంటాం

- సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- ఈ ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణ ప్రయోజనాలకు కలిగే నష్టంపై బలమైన వాదనలు వినిపిస్తాం
- ఆ ప్రాజెక్టు ప్రీ-ఫీజిబిలిటీ నివేదికను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించొద్దని, తిరస్కరించాలని తేల్చి చెప్పాం.




## 'శుభా'రంభం

- అంతరిక్ష కేంద్రానికి బయలుదేరిన శుభాంశు శుక్లా
- నేటి సాయంత్రం 4.30కి అంతరిక్ష కేంద్రానికి చేరిక
- 90% అనుకూలంగా వాతావరణం
- 41 ఏళ్ల తర్వాత భారత్ ఘనత
- ఎంతో అద్భుత యాత్ర: శుక్లా
- కేంద్ర క్యాబినెట్ ప్రశంస
- రాష్ట్రపతి, ప్రధాని శుభాకాంక్షలు

## ఆ ఐదింటిలో... టాప్-10లో భారత్

- కీలక సాంకేతిక రంగాల పోటీలో ముందంజ
- ఏఐ, అంతరిక్ష విభాగాల్లో మెరుగైన స్థానం
- హార్వర్డ్ కెన్నడీ స్కూల్ నివేదికలో వెల్లడి






## లాసెట్‌లో 30,311 మంది ఉత్తీర్ణత

ఫలితాలు వెల్లడించిన ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

# డెడ్‌లైన్.. సెప్టెంబర్ 30

- ఆలోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- 'రిజర్వేషన్లు' తేల్చేందుకు 30 రోజుల గడువు
- ఆ తర్వాత ఎన్నికల ప్రక్రియ పూర్తికి 60 రోజుల సమయం



హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు బుధవారం తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు కాపీ అందిన 30 రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలని సర్కారుకు స్పష్టం చేసింది. అప్పటి నుంచి 60 రోజుల్లో రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపింది. గత పంచాయతీల కాల పరిమితి ముగిసి 14 నెలలు దాటిందంటూ, అయితే ఇప్పుడు 'ఆలస్యం'పై మెరిట్స్‌లోకి వెళ్లడం లేదని హైకోర్టు పేర్కొంది. పంచాయతీ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ నల్లగొండ జిల్లా మల్లేపల్లి సర్పంచ్ పార్వతి, కుర్మపల్లి సర్పంచ్ శ్రీనివాస్, జనగాం జిల్లా కాంచనపల్లి సర్పంచ్ విజయ, నిర్మల్ జిల్లా తల్వేడ సర్పంచ్ అనిల్‌కుమార్, కరీంనగర్ జిల్లా చంగర్ల సర్పంచ్ వేణుగోపాల్, నిజాయతీగూడెం సర్పంచ్ మురళీధర్ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ చేపట్టి ఆయా పక్షాల వాదనల అనంతరం గతంలో తీర్పు రిజర్వు చేసిన జస్టిస్ టి.మాధవీదేవి బుధవారం తీర్పు వెలువరించారు. 'గ్రామ పంచాయతీల - మిగతా2లో

## 9 రోజుల్లో రైతు భరోసా జమ.. ఇదే తొలిసారి

- డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన
- రైతుబంధు పథకం కింద గత భారాస ప్రభుత్వ పాలనలో ఏనాడూ సక్రమంగా పంపిణీ చేయలేదు



హైదరాబాద్

రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లో రూ.8,744.13 కోట్లను రైతుల ఖాతాల్లో జమచేయడం ఇదే తొలిసారి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. రైతుబంధు పథకం కింద గత భారాస ప్రభుత్వ పాలనలో ఏనాడూ సక్రమంగా పంపిణీ చేయలేదని ఆయన ఆరోపించారు. ఈ పథకం కింద గత 10 సంవత్సరాలలో సీజన్ వారీగా విడుదలైన నిధుల వివరాలను బుధవారం భట్టి విడుదల చేశారు. 2023లో అసెంబ్లీ ఎన్నికల ముందు యాసంగి సీజన్‌లో రైతుబంధు పథకం కింద భారాస ప్రభుత్వం నిధులు జమ చేయలేదని ఆయన విమర్శించారు. 2020లో మిగులు బడ్జెట్ ఉన్నప్పటికీ రైతుబంధు నిధుల పంపిణీకి గరిష్ఠంగా 169 రోజులు అంటే సుమారు ఐదున్నర నెలల సమయం తీసుకున్నారని ఆయన వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటికి లోటు బడ్జెట్ ఉన్నా రైతుభరోసా కింద - మిగతా2లో

# డెడ్‌లైన్.. సెప్టెంబర్ 30

-మొదటిపేజీ తరువాయి

పదవీకాలం 2024 జనవరి 31తో ముగిసింది. రాజ్యాంగం ప్రకారం పదవీకాలం ముగిసేలోపే ఎన్నికలపై ఎస్ఈసీ నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికలు నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలి. ఆ మేరకు పిటిషనర్ల వాదన ఆమోదయోగ్యం. పంచాయతీల పదవీకాలం ముగిసి 14 నెలల కంటే ఎక్కువ సమయమే గడిచింది. అయితే ఆలస్యం సమర్థనీయమా.. లేదా.. అనే అంశాల్లోకి ప్రస్తుతం వెళ్లదలుచుకోవడంలేదు. వార్డు సభ్యులు, సర్పంచుల సీట్ల రిజర్వేషన్లు సహా ఎన్నికల ప్రకియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం సముచితమని కోర్టు భావిస్తోంది. అయితే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఐదు దశల ప్రక్రియను పూర్తి చేసేందుకు కనీసం 20 రోజులు అవసరమని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. దీన్ని పరిగణనలోకి తీసుకుని సెప్టెంబర్ 30లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశిస్తున్నాం..' అని న్యాయమూర్తి తెలిపారు.

**ఇరుపక్షాల వాదనలు ఇలా..**

అంతకుముందు ప్రభుత్వం తరఫున ఏఏజీ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ.. 'ఎన్నికల ప్రక్రియలో 5 దశలు ఉండగా, 3 దశలు ఇప్పటికే పూర్తయ్యాయి. మరో రెండు దశలను 20 రోజుల్లో పూర్తి చేస్తాం. పంచాయతీలకు ఎన్నికల నిర్వహణ విషయంలో ఎస్ఈసీకి సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అయితే బీసీ కులాల వారీగా రాజకీయ



వెనుకబాటుతనాన్ని గుర్తించే ప్రక్రియకు కొంత సమయం పట్టింది. ఇప్పుడు డేటా సిద్ధంగా ఉంది..' అని చెప్పారు. ఎస్ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ.. 'బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. రిజర్వేషన్లు తేలకుండా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సొంతంగా ఎన్నికల నిర్వహణపై మేం నిర్ణయం తీసుకోలేం. ఎన్నికల ప్రక్రియకు సర్కార్ అంగీకరించిన నాటి నుంచి మాకు రెండు నెలల సమయం అవసరం..' అని నివేదించారు. పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. 'ఐదేళ్ల వ్యవధి ముగిసేలోపు పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడం రాజ్యాంగ విరుద్ధం. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి ఎన్నికలు నిర్వహిస్తామని గత అక్టోబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు హామీ ఇచ్చింది. ఆ హామీని నిలబెట్టుకోలేదు. ఎస్ఈసీ మౌన ప్రేక్షకుడిలా వ్యవహరిస్తోంది..' అని విమర్శించారు.

# 'బనకచర్ల'ను చట్టపరంగా అడ్డుకుంటాం

హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టును చట్టపరంగా అడ్డుకుంటామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టంచేశారు. ఈ ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణ ప్రయోజనాలకు కలిగే నష్టంపై బలమైన వాదనలు వినిపిస్తామన్నారు. హైదరాబాద్‌లోని నీటిపారుదల శాఖ కేంద్ర కార్యాలయంలో ఉన్నతాధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ... "బనకచర్ల పథకంతో తెలంగాణకు ఏర్పడనున్న ముప్పుపై సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ఈ నెల 19న కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు వివరంగా పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చాం. ఆ ప్రాజెక్టు ప్రీ-ఫీజిబిలిటీ నివేదికను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించొద్దని, తిరస్కరించాలని తేల్చి చెప్పాం. దాంతో నివేదికను ఆమోదించలేదని, త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. పదేళ్ల భారాస పాలనలో పుట్టుకొచ్చిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టును ఏపీలో నిర్మిస్తే రాష్ట్ర ప్రయోజనాలకు కలిగే నష్టంపై ఈ నెల 30న మధ్యాహ్నం 3 గంటలకు ప్రజాభవన్‌లో పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను ఏర్పాటు చేశాం" అని పేర్కొన్నారు. సొరంగాల నిర్మాణంలో అపార అనుభవమున్న ఇద్దరు ప్రముఖ సైనికాధికారులను రాష్ట్ర నీటిపారుదల శాఖలోకి తీసుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. భారత సైన్యంలో ఇంజినీర్–ఇన్–చీఫ్‌గా పనిచేసిన జనరల్ హర్పల్‌సింగ్‌ను నీటిపారుదల శాఖకు సలహాదారుడిగా ఉండాలని ఆహ్వానించాం. అంతర్జాతీయ స్థాయిలో పేరు గడించిన టన్నెల్ టెక్నాలజీ నిపుణుడు పరీక్షిత్ మెహ్రా నీటిపారుదల శాఖలో చేరనున్నారు" అని వెల్లడించారు.



కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ అంజాద్ హుస్సేన్, ఓఅండ్ఎం ఈఎన్సీ శ్రీనివాస్, డిప్యూటీ ఈఎన్సీ శ్రీనివాస్, నల్గొండ ప్రాజెక్టుల సీఈ అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**2008 బ్యాచ్ ఏఈఈల పదోన్నతులకు చర్యలు**

నీటిపారుదల శాఖలో 17 ఏళ్లుగా సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్లు(ఏఈఈ)గా పనిచేస్తున్న వారికి నిబంధనల మేరకు పదోన్నతులు కల్పించే చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఆదేశించారు. హైదరాబాద్‌లోని జలసౌధలో మంత్రిని 2008 బ్యాచ్ ఏఈఈలు కలిసి తమకు సుదీర్ఘకాలంగా పదోన్నతులు లేకపోవడాన్ని వివరించారు. స్పందించిన ఆయన వెంటనే సంబంధిత ఇంజినీర్లకు తగిన పదోన్నతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను ఆదేశించారు. ఏఈఈలు ఈ సందర్భంగా శాఖలో 125 డీఈఈ పోస్టులు ఖాళీగానే ఉన్నాయని, వాటిలో తమను భర్తీ చేయాలని మంత్రిని కోరారు.

**కాళేశ్వరం బ్యారేజీలపై సమీక్ష**

కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన నివేదికలపై మంత్రి ఉత్తమ్ సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... "ఎన్‌డీఎస్ఏ సూచనలను వెంటనే అమలులోకి తేవాలి. పునరుద్ధరణ పనులను త్వరగా పూర్తి చేసేందుకు ప్రతి వారం సమీక్ష సమావేశం నిర్వహిస్తా. కేంద్ర జలసంఘం సూచనలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలి. డిండి ప్రాజెక్టు భూసేకరణపై సంబంధిత జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించాలి. ఎస్ఎల్‌బీసీ పురోగతిపై అంతర్జాతీయ స్థాయి ఏజెన్సీలతో చర్చించి ప్రతిపాదనలను స్వీకరిస్తాం. ఖర్చుకు వెనకాడకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనులను చేపట్టాలి. నీటిపారుదల శాఖలో పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేయాలి. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రధాన ప్రాజెక్టుల్లో పూడికతీతపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. నాగార్జునసాగర్‌లో పూడికతీత పనులు వెంటనే ప్రారంభించాలి. ఈ విషయంపై ఏపీ ప్రభుత్వానికి సమాచారం అందించాలి. సీతారామ ప్రాజెక్టుకు ప్రస్తుతం కేటాయించిన నిధుల పరిమితులకు లోబడి అదనపు ప్యాకేజీలను రూపొందించేలా దృష్టి సారించాలి.

# పుణెకు సై.. హైదరాబాద్‌కు నై!

హైదరాబాద్

మహారాష్ట్రలోని పుణెలో మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రివర్గం... హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రతిపాదనలను మాత్రం విస్మరించింది. మహారాష్ట్ర సర్కారుతో కలిసి పుణె మెట్రో రెండో దశను చేపట్టేందుకు కేంద్రం పచ్చజెండా ఊపింది. కానీ, హైదరాబాద్ మెట్రో రెండో దశ 'ఏ' భాగానికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను కేంద్రానికి సమర్పించి 8 నెలలు కావొస్తున్నా స్పందన కరవైంది. ఈ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు కోరింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రధాని మోదీని పలుమార్లు కలిసి విన్నవించారు. గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిని సీఎం ఇటీవల స్వయంగా కలిసి మెట్రో విస్తరణకు ఆమోదం తెలపాలని కోరారు. బుధవారం నాటి కేంద్ర మంత్రివర్గ సమావేశంలో హైదరాబాద్ మెట్రో రైలు అంశమే చర్చకు రాకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది.

**ఐదు కారిడార్లతో ప్రతిపాదనలు..**

హైదరాబాద్ మెట్రో రెండో దశ మొదటి భాగంలో ఐదు కారిడార్లను ప్రతిపాదించారు. 76.4 కి.మీ.గాను రూ.24,269 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేశారు. డీపీఆర్‌లను గతేడాది జులై 26న రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. నవంబరు 2న పరిపాలనాపరమైన అనుమతులు జారీ చేసింది. ఒక్కో కారిడార్ డీపీఆర్‌లతో పాటు హెచ్ఎండీఏ పరిధి వరకు సిద్ధం చేసిన కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్(సీఎంపీ) ట్రాఫిక్ అధ్యయన నివేదిక, ప్రత్యామ్నాయ రవాణా ప్రణాళికలు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పరిపాలనా అనుమతులను జత చేసి... నవంబరు 4న కేంద్రానికి పంపారు. ప్రాజెక్టు పూర్తయితే 8 లక్షల మంది ప్రయాణికులకు అత్యాధునిక, కాలుష్యరహిత రవాణా సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. ట్రాఫిక్ పెరుగుదల దృష్ట్యా మెట్రో విస్తరణ అత్యవసరమని చెప్పారు.



రాష్ట్ర ప్రతిపాదన పరిశీలనలో ఉందని కేంద్రం ఇటీవల తెలిపింది. పుణె రెండో దశ పూర్తయితే 2027 నాటికి నిత్యం 96 వేల మంది ప్రయాణిస్తారని అంచనా. ప్రయాణికుల సంఖ్య తక్కువే అయినా ఆ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపిన కేంద్రం... అందుకు 8 రెట్ల మంది ప్రయాణించే హైదరాబాద్ మెట్రో విస్తరణను విస్మరించడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంటోంది.

**సంయుక్త ప్రాజెక్టుగా...**

మెట్రో 2(ఏ) ప్రాజెక్టు మొత్తం వ్యయంలో 30 శాతం అంటే రూ.7,313 కోట్లను తాము భరిస్తామని, కేంద్ర ప్రభుత్వం తన వాటా 18 శాతం కింద రూ.4,230 కోట్లు భరించాలని, మరో 48 శాతం రూ.11,693 కోట్లను జైకా(జపాన్ ఇంటర్‌నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ) వంటి సంస్థల నుంచి రుణాలు తీసుకునేందుకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. మిగిలిన 4 శాతం పీపీపీ ద్వారా సమకూర్చుకునేలా ప్రాజెక్టును డిజైన్ చేశారు. కాగా, మెట్రో 2(బి)లోని మూడు కారిడార్లలో 86.1 కి.మీ. ప్రతిపాదనలకు సంబంధించి డీపీఆర్‌లను రాష్ట్ర ప్రభుత్వం శనివారమే కేంద్రానికి సమర్పించింది.

# అంతా మీ ఇష్టమేనా..?

-మొదటిపేజీ తరువాయి

వరకూ అనేక ఉమ్మడి ప్రవేశ పరీక్షలను దిగ్విజయంగా నిర్వహించారని, ఎక్కడా ఎలాంటి సమస్యలు రాలేదని సీఎం సమావేశంలో కొనియాడారు. కేవలం ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ విషయంలోనే సమస్య ఎందుకు వస్తుందని అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా 'మండలి అధికారులు ఇష్టానుసారం చేస్తున్నారు'అంటూ విద్యాశాఖ అధికారులు అనడంపై సీఎం సీరియస్ అయినట్టు తెలిసింది. వ్యక్తిగత సమస్యలతో విద్యార్థులకు అసౌకర్యం కలిగించేలా చేయడం సరికాదని అన్నట్టు సమాచారం.

ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డితో తాను స్వయంగా మాట్లాడతానని, ఆయన సంస్కరణలపై పట్టుదలగా ఉన్నారని సీఎం అన్నట్టు తెలిసింది. సాంకేతిక విద్య అధికారుల ప్రమేయం లేకుండా కౌన్సెలింగ్ చేపడతామని ఉన్నత విద్యామండలి చెప్పడమే నేరంగా భావించడం సరికాదని సీఎం హితబోధ చేసినట్టు తెలిసింది. ఇంజనీరింగ్ ఫీజుల నిర్ధారణపై కమిటీ వేయాలనే ప్రభుత్వ ఆలోచన కూడా కౌన్సెలింగ్ జాప్యానికి కారణమన్న అధికారుల వాదనతో సీఎం ఏకీభవించలేదని తెలిసింది. అధికారులంతా ఒకసారి కూర్చొని వ్యక్తిగత అంశాలుంటే మాట్లాడుకోవాలని సూచించినట్టు తెలిసింది.


**బడిబాటపై అసంతృప్తి**

బడిబాటపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం. ప్రభుత్వ బడుల్లో ఎక్కువ మందిని చేర్చడమే లక్ష్యంగా చేపట్టిన బడిబాట ఆశించిన పురోగతి సాధించలేదని ఆయన అన్నట్టు తెలిసింది. ఉన్నతాధికారులే ఈ కార్యక్రమాన్ని లైట్‌గా తీసుకున్నారని, ఇక క్షేత్రస్థాయిలో ఎందుకు స్పందన ఉంటుందని సీఎం అన్నట్టు సమాచారం.

ప్రభుత్వ బడులను అదనపు కలెక్టర్లు సందర్శించాలి : సీఎం

ప్రతీజిల్లా అదనపు కలెక్టర్ వారంలో రెండుసార్లు ప్రభుత్వ స్కూళ్లను సందర్శించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సమావేశ వివరాలపై బుధవారం ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ఏడాది ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ స్కూళ్లలో 48 వేల మంది చేరినట్టు సీఎం తెలిపారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కొత్త గదులను నిర్మించాలని అధికారులకు చెప్పారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు పాఠశాలల్లో వసతులు కల్పించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం తయారీకి సంబంధించి గ్యాస్, కట్టెల పొయ్యిల బాధల వంట చేసే మహిళలకు విముక్తి కల్పించాలని, సోలార్ కిచెన్ల ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్యకు పొంతన ఉండటం లేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. వారంతా ఇంటర్‌లో చేరేలా చూడాలన్నారు. ఇంటర్ అనంతరం జీవనోపాధికి అవసరమైన స్కిల్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని సీఎం అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ దేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.హరిత తదితరులు పాల్గొన్నారు.

# లాసెట్‌లో 30,311 మంది ఉత్తీర్ణత




హైదరాబాద్

న్యాయవిద్య కోర్సుల్లో ప్రవేశానికి ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీ లాసెట్)లో 30,311 (66.46 శాతం) అర్హత సాధించారు. మూడేళ్లు, ఐదేళ్లు, పీజీ లాసెట్‌కు మొత్తం 57,715 మంది దరఖాస్తు చేయగా, 45,609 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 30,311 మంది అర్హత సాధించారు. లాసెట్ ఫలితాలను ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి బుధవారం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండలి వైస్‌చైర్మన్లు ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్‌కే.మహమ్మూద్, మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి.విజయలక్ష్మి, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్ తదితరులు పాల్గొన్నారు. అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 82.19 శాతం ఉత్తీర్ణత సాధించగా, నిజామాబాద్ 59.24 శాతంతో ఆఖరి స్థానంలో ఉందని బాలకిష్టారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అన్ని కోర్సులకు కలిపి 31 కాలేజీలున్నాయని, ఇందులో 8,680 సీట్లు ఉన్నాయన్నారు.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే...

బోథ్: తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను ఐదేళ్ల లా కోర్సులో టాప్ ర్యాంకు సాధించినట్టు ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రానికి చెందిన రుతిక తెలిపారు. లా చదవాలనే ఆకాంక్షతోనే సీరియస్‌గా ప్రిపేర్ అయ్యానని చెప్పారు.

సివిల్స్ టార్గెట్

సిద్దిపేటజోన్: మూడేళ్ల లా కోర్సులో మూడో ర్యాంకు సాధించిన సిద్దిపేటకు చెందిన మాడుగుల శిరీష్ శర్మ సివిల్స్ సాధించడమే తన టార్గెట్ అని చెప్పారు. బీటెక్ పూర్తిన చేసిన శిరీష్ ఉద్యోగ ప్రయత్నాల్లోనే భాగంగానే లాసెట్ రాశాడు. ఆయన తండ్రి సిద్దిపేట రూరల్ ఎంపీడీఓగా పనిచేస్తున్నారు.

# 9 రోజుల్లో రైతు భరోసా జమ.. ఇదే తొలిసారి


-మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వంతో పోలిస్తే ఎకరాకు రూ.2,000 అదనంగా కలిపి ఏడాదికి రూ.12,000 ఇస్తోందన్నారు. ఈ వానాకాలం సీజన్‌లో కేవలం తొమ్మిది రోజుల్లో రూ.8,744.13 కోట్లను రైతుల ఖాతాల్లో జమచేయడం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అని ఆయన పేర్కొన్నారు.

**కుటీర పరిశ్రమలను ప్రోత్సహిస్తాం**

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: కుటీర పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సాహం అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మైదానంలో 'బీసీ కులవృత్తుల వస్తు ప్రదర్శన' ప్రారంభమైంది. మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌లతో కలిసి భట్టి విక్రమార్క ప్రదర్శన ప్రారంభించారు. 30 స్టాళ్లలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన ఈ నెల 29 వరకు జరగనుంది. స్టాళ్లను పరిశీలిస్తూ భట్టి విక్రమార్క కుమ్మరి స్టాల్‌లో కుండను తయారు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లాంటి నగరంలో యాంత్రిక జీవనానికి అలవాటు పడిన ప్రజలు బయటకు వచ్చి కుటీర పరిశ్రమల్లో తయారైన వస్తువులను కొనుగోలు చేసేందుకు ఇదో మంచి అవకాశమన్నారు. పొన్నం మాట్లాడుతూ ప్రతి ఆషాఢ మాసంలో బోనాల ఉత్సవాల్లో బోనం మొదలు ప్రతి వస్తువు కుల వృత్తుల నుంచే రూపొందుతుందన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, ఆమిర్ అలీఖాన్, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, బీసీ కమిషన్ సభ్యులు, కార్పొరేషన్ల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఐదింటిలో... టాప్-10లో భారత్



కీలకమైన ఐదు ప్రధాన సాంకేతిక రంగాల్లో భారత్ టాప్%–%10లో చోటు సంపాదించింది. ఈ రంగాల్లో ప్రపంచంలోని 25 ప్రధాన దేశాల సామర్థ్యాలను తెలియజేస్తూ హార్వర్డ్ కెన్నడీ స్కూల్‌కు చెందిన బెల్ఫర్ సెంటర్ ఫర్ సైన్స్‌అండ్ ఇంటర్నేషనల్ అఫైర్స్ 'క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇండెక్స్' అనే సూచీని రూపొందించింది. ఏఐ, బయోటెక్నాలజీ, సెమీకండక్టర్స్, అంతరిక్షం, క్వాంటమ్ టెక్నాలజీ విభాగాల్లో దేశాల తయారీ సామర్థ్యం, సాంకేతిక పురోగతి, ప్రభుత్వ నియంత్రణ, అంతర్జాతీయంగా స్థానం, మానవ వనరులు, ఆర్థిక వనరుల వంటి అంశాల ఆధారంగా దేశాలకు స్థానాలు కేటాయించారు.

**ఏఐలో దూసుకుపోతూ..**

కృత్రిమ మేధ విభాగంలో భారత్ దూసుకుపోతోందని చెప్పాలి. దేశంలో ఏఐ వినియోగం.. అమెరికా, యూకేలతో పోలిస్తే ఎక్కువగా ఉంది. ఇంటర్నెట్ వినియోగదారుల్లో 90% మంది ఏదో ఒక విధంగా ఏఐని వాడుతున్నారు. దేశంలో ఏఐ యూజర్ల సంఖ్య 72 కోట్లు దాటింది. 'క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇండెక్స్' ఏఐ విభాగంలో జపాన్ , తైవాన్ , దక్షిణ కొరియా కంటే మనం ముందున్నాం. బయో టెక్నాలజీ రంగంలో ప్రపంచంలో భారత్ అగ్రదేశాల సరసన చోటు దక్కించుకుంది. వ్యాక్సిన్ల ఉత్పత్తిలో మనమే ప్రపంచంలో నంబర్ వన్. ఈ సూచీలోని బయోటెక్నాలజీ విభాగంలో ఫ్రాన్స్, తైవాన్ , దక్షిణ కొరియాలను మనం అధిగమించాం

**సిలికాన్ వేఫర్ల ఉత్పత్తిలో..**

సెమీకండక్టర్ల తయారీలో వాడే సిలికాన్ వేఫర్ల ఉత్పత్తిలో ప్రపంచంలో మనం మూడో స్థానంలో ఉన్నాం. ప్రపంచ చిప్ వినియోగంలో 10 శాతం వాటా భారత్ కైవసం చేసుకుంది. చిప్ డిజైన్ సౌకర్యాలలో ప్రపంచంలో 7% మాత్రమే భారత్ కలిగి ఉన్నప్పటికీ.. ప్రపంచంలోని డిజైన్ ఇంజనీర్లలో దాదాపు 20% మంది భారత్‌లోనే ఉన్నారు. వీరిలో అత్యధికులు యూఎస్, యూరప్ సంస్థల కోసం పనిచేస్తున్నారు. ఈ సూచీలో సెమీకండక్టర్స్ విభాగంలో మనం ఫ్రాన్స్‌కంటే ముందున్నాం.

**5వ అతిపెద్ద సంస్థగా ఇస్రో**

అంతరిక్ష పరిశోధనలో ప్రపంచంలో 5వ అతిపెద్ద సంస్థగా ఇస్రో చోటు సంపాదించింది. ప్రపంచంలో మొదటి ప్రయత్నంలోనే ప్రతిష్టాత్మక 'మంగళ్‌యాన్' ప్రాజెక్టు ద్వారా అంగారకుడిపైకి అడుగుపెట్టిన దేశం భారత్. ఈ సూచీలో అంతరిక్ష విభాగంలో జపాన్ , దక్షిణ కొరియా, తైవాన్ కంటే మనదేశం ముందుంది. క్వాంటమ్ టెక్నాలజీకి సంబంధించి అత్యధిక పేటెంట్లకు దరఖాస్తు చేసిన దేశాల్లో మనదేశం 9వ స్థానంలో ఉంది. ఈ సూచీలో క్వాంటమ్ టెక్నాలజీలో తైవాన్, దక్షిణ కొరియాలను భారత్ మించిపోవడం గమనార్హం. ఏయే అంశాల ఆధారంగా స్కోర్‌ను నిర్ణయించారంటే...

ఏఐ

టాప్ మోడల్స్ కచ్చితత్వం, డేటా, ఆల్గరిథమ్స్, కంప్యూటింగ్ పవర్, నియంత్రణ, అంతర్జాతీయంగా స్థానం, మానవ వనరులు, ఆర్థిక వనరులు.

**బయోటెక్నాలజీ**

జన్యు ఇంజనీరింగ్, ఔషధాల తయారీ, వ్యాక్సిన్ పరిశోధన, వ్యవసాయ సాంకేతికత, నియంత్రణ, అంతర్జాతీయంగా స్థానం, మానవ వనరులు, భద్రత, ఆర్థిక వనరులు.

**సెమీకండక్టర్స్**

అసెంబ్లింగ్, టెస్టింగ్, ఎక్విప్‌మెంట్, తయారీ–ఫ్యాబ్రికేషన్ , చిప్ డిజైన్ %–% టూల్స్, ప్రత్యేక ముడిపదార్థాలు%–%వేఫర్స్, నియంత్రణ, అంతర్జాతీయంగాస్థానం, మానవ వనరులు, ఆర్థిక వనరులు.

స్పేస్

రిమోట్ సెన్సింగ్, టెలికమ్యూనికేషన్ ్స, పొజిషనింగ్%–నావిగేషన్ %–%టైమింగ్, సైన్ ్స%–% అంతరిక్ష పరిశోధన, దేశీయంగా అంతరిక్ష ప్రయోగ సామర్థ్యం, నియంత్రణ, అంతర్జాతీయంగా స్థానం, మానవ వనరులు, ఆర్థిక వనరులు

**క్వాంటమ్**

క్వాంటమ్ కంప్యూటింగ్, కమ్యూనికేషన్స్ , సెన్సింగ్,ప్రభుత్వ విధానాలు, అంతర్జా తీయంగా స్థానం, మానవ వనరులు, భద్రత, ఆర్థిక వనరులు.

# 'శుభా'రంభం

దిల్లీ

భారత అంతరిక్ష చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ.. 140 కోట్ల మంది భారతీయుల ఆశలను మోస్తూ భారత వైమానిక దళ ఫైటర్ పైలట్ అయిన మన వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్షంలోకి దూసుకెళ్లారు. మరో ముగ్గురితో కలిసి భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు అమెరికాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి యాక్సియం–4 మిషన్‌లో భాగంగా స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్–9 రాకెట్‌ద్వారా డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్‌లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్‌ఎస్) ఆయన పయనమయ్యారు. గురువారం సాయంత్రం 4.30 గంటలకు ఆయన ఐఎస్‌ఎస్‌కు చేరుకుంటారు. 14 రోజులపాటు అక్కడ గడుపుతారు. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ యాత్ర బుధవారం ప్రారంభమైంది. అయితే ప్రయోగానికి 60 సెకన్ల ముందు ఓ చిన్న లోపాన్ని ఇంజినీర్లు సరిచేయడంతో సజావుగా సాగింది. 41 ఏళ్ల తర్వాత భారతీయుడొకరు అంతరిక్షంలోకి వెళ్లడం ఇదే తొలిసారి. ఈ యాత్ర సమయంలో వాతావరణం 90 శాతం అనుకూలంగా ఉందని శాస్త్రవేత్తలు ప్రకటించారు. నాసా, యాక్సియం స్పేస్, స్పేస్‌ఎక్స్ ఇందులో పాలుపంచుకున్నాయి. అంతరిక్ష యాత్ర ఆరంభాన్ని మన దేశంలోని పలు ప్రాంతాలతోపాటు పోలండ్, హంగరీ, అమెరికాల్లో పలువురు వీక్షించారు. రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంపట్ల కేంద్ర క్యాబినెట్ హర్షం వ్యక్తం చేసింది. దేశం గర్వించదగిన క్షణమంటూ యాత్రను స్వాగతిస్తూ తీర్మానం చేసింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ.. శుభాంశుకు శుభాకాంక్షలు తెలిపారు. అంతరిక్ష యానంలో ఉన్న శుక్లా.. ఎంత అద్భుత యాత్ర అంటూ భూకక్ష్యలోకి వెళ్లాక సంతోషాన్ని పంచుకున్నారు.



**10 నిమిషాల్లో భూకక్ష్యలోకి..**

యాక్సియం–4 మిషన్‌లో భాగంగా ఫాల్కన్–9 రాకెట్‌ద్వారా శుభాంశు శుక్లా (భారత్), పెగ్గీ విట్సన్ (నాసా అంతరిక్ష మిషన్ మాజీ కమాండర్– అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ –విస్నీవ్‌స్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ) అంతరిక్షంలోకి దూసుకెళ్లారు. ప్రపంచం మొత్తం ఆసక్తిగా చూస్తుండగా నింగిలోకి దూసుకెళ్లిన వారు.. 10 నిమిషాల తర్వాత 200 కిలోమీటర్ల ఎత్తులోని భూకక్ష్యలోకి ప్రవేశించారు. డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ 28 గంటలు ప్రయాణించి గురువారం సాయంత్రం 4.30 గంటలకు ఐఎస్‌ఎస్‌కు చేరుకుంటుంది. 41 ఏళ్ల కిందట 1984లో సోవియట్ రష్యాకు చెందిన సల్యూత్–7 స్పేస్ స్టేషన్ నుంచి రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లి వచ్చారు. ఆ తర్వాత మళ్లీ శుభాంశు శుక్లాకు ఈ అవకాశం దక్కింది. కక్ష్యలోకి ప్రవేశించిన తర్వాత తమ సరికొత్త క్యాప్సూల్ పేరును 'గ్రేస్'గా వ్యోమగాములు వెల్లడించారు.

ఈ మిషన్‌ను పెగ్గీ విట్సన్.. కమాండ్ చేస్తారు. శుభాంశు శుక్లా.. పైలట్‌గా సేవలందిస్తారు. స్లావోస్జ్, టిబర్.. మిషన్ స్పెషలిస్టులుగా వ్యవహరిస్తారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని మోదీల సంకల్పంలో భాగంగా ఇస్రోతో కలిసి ఈ యాత్ర చేపట్టామని నాసా ఒక ప్రకటనలో వెల్లడించింది.

**'దేశ ప్రజలారా.. నమస్కారం'**

అంతరిక్షంలో పయనిస్తున్న శుభాంశు శుక్లా.. యాత్రానుభవాలను పంచుకున్నారు. భూకక్ష్యలోకి ప్రవేశించిన అనంతరం ఆయన తన స్పందనను తెలియజేశారు. 'నా దేశ ప్రజలారా.. నమస్కారం. 41 ఏళ్ల తర్వాత మనం అంతరిక్షానికి చేరుకున్నాం. ఇది ఒక గొప్ప ప్రయాణం. మేం ఇప్పుడు సెకనుకు 7.5 కిలోమీటర్ల వేగంతో భూమి చుట్టూ తిరుగుతున్నాం. నా భుజాలపై మూడు రంగుల జాతీయ జెండా ఉంది. అది.. నేను మీ అందరితో ఉన్నానని గుర్తు చేస్తోంది. ఇది ఐఎస్‌ఎస్‌కు నా ప్రయాణ ప్రారంభం మాత్రమే కాదు. భారతీయ మానవసహిత స్పేస్‌క్రాఫ్ట్ ప్రయాణం. మీరందరూ ఈ యాత్రలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నా. మనందరం కలిసి భారత మానవసహిత అంతరిక్ష యాత్రను విజయవంతం చేద్దాం' అని 39 ఏళ్ల శుభాంశు శుక్లా పిలుపునిచ్చారు. 'ఎంత అద్భుత యాత్ర (క్యా కమాల్ కీ రైడ్ థీ'). ఇది నా ఒక్కడి అంతరిక్ష యాత్ర కాదు. ఇది భారత దేశం చేపట్టిన మానవ సహిత అంతరిక్ష యాత్రకు శుభారంభం. నా ఒక్కడి ఛాతీయేకాదు.. భారతీయులందరి ఛాతీలు ఈ యాత్రను చూసి ఉప్పొంగాలి. జై హింద్. జై భారత్' అంటూ హిందీలో శుక్లా సందేశం వినిపించారు.

**లఖ్‌నవూలో సంబరాలు**

శుభాంశు శుక్లా అంతరిక్ష పయనం సందర్భంగా ఆయన చదువుకున్న లఖ్‌నవూలోని సిటీ మాంటిస్సోరి పాఠశాలలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. ఒకవైపు సంబరాలు, మరోవైపు ఆనంద భాష్పాలతో నిండిపోయింది. శుభాంశు తల్లిదండ్రులతోపాటు పలువురు ఈ పాఠశాలలో జరిగిన సంబరాల్లో పాల్గొన్నారు. భాంగ్రా నృత్యాలతోపాటు భారత్ మాతా కీ జై అంటూ నినదించారు.

**60 ప్రయోగాలు**

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 14 రోజులపాటు గడపనున్న వ్యోమగాములు.. దాదాపు 60 ప్రయోగాలు చేస్తారు. ఇందులో హ్యూమన్ ఫిజియాలజీ, న్యూట్రిషన్, సీడ్ జెర్మినేషన్‌లలో మైక్రో గ్రావిటీ పరిశోధనలున్నాయి. పలు కార్యక్రమాల్లో అంతరిక్షం నుంచే శుక్లా పాల్గొంటారు. అందులో ప్రధానితో సంభాషణ ఉంది. యాత్రలో భాగంగా ఆయా దేశాల్లో స్థానికంగా లభించే ఆహారాన్నే వ్యోమగాములు తిననున్నారు.

## కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖైదు

దిల్లీ

భారత ప్రజాస్వామ్య చరిత్రలో 1975లో విధించిన ఆత్యయిక పరిస్థితి ఓ చీకటి అధ్యాయమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి ఉల్లంఘనకు గురైన తీరును భారతీయులెవరూ విస్మరించలేరని పేర్కొన్నారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి 50ఏళ్లయిన సందర్భంగా బుధవారం ప్రధాని మోదీ సామాజిక మాధ్యమాల్లో పలు పోస్టుల ద్వారా తన అనుభవాలను, అభిప్రాయాలను వెల్లడించారు. 'ఎమర్జెన్సీతో ప్రాథమిక హక్కులను హరించారు. పత్రికా స్వేచ్ఛను తుడిచిపెట్టారు. అనేక మంది రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు, సాధారణ పౌరులను జైలులో పెట్టారు. నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్నే ఖైదు చేసింది' అని మండిపడ్డారు. ఆత్యయిక పరిస్థితి విధించడాన్ని వ్యతిరేకిస్తూ పోరాడిన ప్రతి ఒక్కరికీ సెల్యూట్ చేస్తున్నట్లు వెల్లడించారు.

ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం దిల్లీలో సమావేశమైన కేంద్ర కేబినెట్..ఆత్యయిక పరిస్థితిని వ్యతిరేకిస్తూ తీర్మానం ఆమోదించింది. అసంఖ్యాకులైన ఎమర్జెన్సీ బాధితుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు గౌరవించుకోవాలనీ నిర్ణయించింది.

**సాధువుగా...అగర్‌బత్తీల విక్రేతగా..**

దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని..ప్రధాని మోదీపై ప్రచురించిన పుస్తకాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆవిష్కరించారు. 'ఎమర్జెన్సీ డైరీస్–ఇయర్స్ దట్ ఫోర్జ్‌డ్ ఎ లీడర్' అనే పేరుతో ప్రచురితమైన ఈ పుస్తకంలో ఆత్యయిక పరిస్థితి సమయంలో మోదీ జీవిత ప్రయాణ విశేషాలను వివరించారు. మాజీ ప్రధాని దేవెగౌడ ముందుమాట రాశారు. ఎమర్జెన్సీ విధించే నాటికి మోదీ 25 ఏళ్ల వయసు వారని అమిత్ షా తెలిపారు. సంఘ్ ప్రచారకుడైన మోదీ.. ఇందిరాగాంధీ నియంతృత్వ పోకడలను వ్యతిరేకిస్తూ నగరాల్లో, గ్రామాల్లో ప్రచారం చేశారని వెల్లడించారు. ప్రభుత్వ నిర్బంధాన్ని తప్పించుకునేందుకు అజ్ఞాతంలో ఉంటూ, మారువేషాల్లో తిరిగారని చెప్పారు. సాధువుగా, సర్దారుగా, అగరబత్తీలు, పత్రికల విక్రేతగా ఎమర్జెన్సీ విధింపును వ్యతిరేకిస్తూ ప్రచారం చేశారని వివరించారు. అదే పట్టుదలతో 2014లో వారసత్వ రాజకీయాలను బద్దలుకొట్టారని షా తెలిపారు. ఎమర్జెన్సీలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను నేటితరానికి తెలియజేయడానికే భాజపా ప్రభుత్వం జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా పాటిస్తున్నట్లు వెల్లడించారు.

**వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే భాజపా డ్రామా: ఖర్గే**

ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తదితర భాజపా నేతలు కాంగ్రెస్‌పై చేస్తోన్న విమర్శలను ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తిప్పికొట్టారు. మోదీ నేతృత్వంలో దేశంలో గత 11 ఏళ్లుగా అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని ఆరోపించారు. తమ పాలనా వైఫల్యాలను దాచిపెట్టడానికే 'సంవిధాన్ హత్య దివాస్' పేరుతో భాజపా నేతలు డ్రామా ఆడుతున్నారని ధ్వజమెత్తారు.

# సాంకేతిక సౌరభం

వనపర్తిటౌన్

వనపర్తి ఎడ్యుకేషన్ హబ్‌కు కేరాఫ్‌గా మారింది. ఇందుకు సంస్థానాదీశుల కాలంలోనే బీజం పడింది. పాఠశాల విద్య, సాంకేతిక విద్యకు వనపర్తి రాజులు జీవం పోశా రు. 1936, అంతకంటే ముందు నిజాం ప్రభువు హయాంలో హైదరాబాద్ రాష్ట్రంలో పది పాఠశాలలు ఉంటే.. అందులో ఒకటి వనపర్తిలో (పాత జూనియర్ కళాశాల) ఏర్పాటు చేసేలా సంస్థానాదీశులు చొరవ తీసుకున్నారు. అప్పట్లో నిరుపేద కుటుంబాలకు చెందిన అన్ని వర్గాల విద్యార్థులకు ప్రతి ఏటా స్కాలర్‌షిప్‌లు అందించే వారు. 1959లో సంస్థానాదీశుడు రాజా రామేశ్వర్‌రావు హయాంలో దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చేతుల మీదుగా ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించారు. ఈ కళాశాలలో చదువుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా.. నేపాల్, జర్మనీ తదితర దేశాల నుంచి వచ్చి సాంకేతిక విద్య ను అభ్యసించారు. ఎలక్ట్రికల్, సివిల్, మెకానికల్ కోర్సుల్లో 30 నుంచి 40 మందికి సాంకేతిక విద్య అందించారు.

**రాజా రామేశ్వర్‌రావు ఔదార్యం..**

ఈ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలను రాజా రామేశ్వర్‌రావు 1959 నుంచి 1971 వరకు సమర్థవంతంగా నడిపారు. ఆ తర్వాత 20 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రాజప్రాసాదాన్ని (కళాశాల భవనం) ఒక్క రూపాయి ఆశించకుండా ప్రభుత్వానికి అందజేశారు. అప్పట్లో రాజా వారి నిర్ణయం సంచలనమని నేటికీ చర్చించుకుంటారు.

**ఆరు కోర్సులతో..**

పాలిటెక్నిక్ విద్య ప్రభుత్వ అదీనంలోకి వచ్చాక మొదట్లో ఉన్న మూడు కోర్సులతో పాటు సీసీపీ, డీ ఫార్మసీ, ఇన్‌స్ట్రుమెంటేషన్ కోర్సులతో కళాశాల కొనసాగుతోంది. 1,200 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా.. కృష్ణదేవరాయ పాలిటెక్నిక్ పేరుతో రాజప్రాసాదం విరాజిల్లుతోంది.

**55 ఏళ్ల తర్వాత మహిళా పాలిటెక్నిక్ కళాశాల..**

వనపర్తిలో సాంకేతిక విద్యకు అడుగులు పడిన 55 ఏళ్ల తర్వా త జిల్లాలోని పెబ్బేరుకు మహిళా పాలిటెక్నిక్ కళాశాల మంజూరైంది. ఇందులో రెండు కోర్సులు ఉన్నాయి. ప్రస్తుతం 300 మంది విద్యార్థినులు చదువుతున్నారు. రాజుల కాలంలోనే మోడల్ బేసిక్ ప్రాక్టిసింగ్ స్కూల్‌ను ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్య అనంతరం కొన్నేళ్ల పాటు వనపర్తి పాతబజార్‌లోని హనుమాన్, శంకర్‌గంజ్‌లోని దేవాలయాల్లో బ్రాహ్మణులు నిరుపేదలకు చదువులు చెబుతూ జీవ నం సాగించేవారు. సంస్థానాధీశుల కాలం నుంచే వనపర్తిలో విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే ఇక్కడ పాఠశాల విద్యకు ప్రాధాన్యం ఉంది. ఫలితంగా ఇక్కడి ప్రజలు విద్యాపరంగా చైతన్యవంతులు అని గుర్తింపు వచ్చింది.

**ఉపాధి అవకాశాలు మెండు..**

ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ శాఖ గుర్తింపు పొందిన పాలిటెక్నిక్ విద్య విద్యార్థులకు వరంలాంటిది. పాలిటెక్నిక్ విద్యతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయి. పలు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రథమ ప్రాధాన్యం ఇస్తారు. ప్రైవేట్ కంపెనీల్లో రూ. 3 లక్షల నుంచి రూ. 4 లక్షల వరకు సంపాదించొచ్చు. డిప్లొమాతోనే విద్యార్థులు స్థిరపడే అవకాశం పాలిటెక్నిక్ విద్యతో చేకూరుతుంది. త్వరలో జరిగే పాలిసెట్ కౌన్సిల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. %–% జగన్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, వనపర్తి

**విద్యాపర్తిగా గుర్తింపు..**

రాజుల కాలం నుంచే విద్యకు ప్రాధాన్యం ఇచ్చారు. సాంకేతిక విద్యలో వనపర్తికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచే కాకుండా రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ జిల్లాల నుంచి ఇక్కడకు వచ్చి విద్యనభ్యసించారు. జిల్లాలోని పెబ్బేరులో పదేళ్ల క్రితం మహిళా పాలిటెక్నిక్ కళాశాలతో పాటు ప్రైవేట్ రంగంలోనూ సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చింది.

**ఉన్నత స్థాయికి చేర్చింది..**


వనపర్తిలో విద్యనభ్యసించిన ఎంతోమంది అత్యున్నత స్థాయికి చేరారు. నిజాం కాలం నుంచి వచ్చిన ప్రతి విద్యాసంస్థ ప్రారంభం వెనుక ప్రజా పోరాటాలు, ప్రజల ఆకాంక్షలు ఇమిడి ఉన్నాయి. రాజరికం నుంచి ప్రస్తుత రాజకీయ పార్టీలకు అతీతంగా విద్యావికాసంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే వనపర్తి అగ్రగామిగా నిలుస్తుంది. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, సైంటిస్టులు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి వంటి వారితో పాటు ప్రతి రంగంలో వనపర్తి అక్షర జ్ఞానం కనిపిస్తుంది. నిజాం కాలంలో ప్రతిభ కలిగిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చి ప్రోత్సహించిన చరిత్ర ఈ ప్రాంతానికి ఉంది. అంతే కాకుండా కులమతాలకు అతీతంగా అందరికీ విద్య అందించడంలో వనపర్తి ఆది నుంచీ అడుగులు వేస్తోంది.

## కోటగిరి బస్టాండు నిర్మాణం పై ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం ఎందుకు.



అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి గైనిశంకర్ కోటగిరి నిజామాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఈరోజు కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శ్రీ నలంద స్కూల్లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ప్రెస్ మీట్ ని ఉద్దేశిస్తూ సిపిఐ పార్టీ బాన్సువాడ నియోజకవర్గం ఇన్చార్జి దుబాస్ రాములు కోటగిరి సిపిఐ మండల కార్యదర్శి ఏ విటల్ గౌడ్ మాట్లాడుతూ కోటగిరి గ్రామంలో ప్రస్తుతం బస్టాండు లేక ప్రజలు విద్యార్థులు మహిళలు చిన్నపిల్లలు ఎంతో ఇబ్బంది గురవుతున్నప్పటికీ మరి స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు ఎందుకు దృష్టి పెట్టలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రస్తుతం కోటగిరి బస్టాండు ప్రజలకు చాలా అవసరమని నిలువ నీడ లేక బస్సులు వచ్చేవరకు రోడ్డుపై నిలబడి ఇబ్బందులకు గురవుతున్నారని ప్రస్తుతం వర్షాకాలం మొదలవుతుందని కోటగిరి గ్రామంలో పాలిటెక్నికల్ కాలేజీ జూనియర్ కాలేజీ ప్రవేట్ స్కూల్స్ విద్యార్థులు నిత్యం ప్రజలు వేళల్లో పయనిస్తున్నారు కనీసం మహిళలకు మూత్రశాలలు లేకపోవడం ఇది ఎంత సిగ్గుచేటు అని అన్నారు స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు డబ్బులు వచ్చిన పనులు చేస్తున్నారు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు ఎందుకు చేయలేకపోతున్నారు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కోటగిరి దత్తత తీసుకున్న గ్రామంలో బస్టాండు లేకపోవడం ఎంత సిగ్గుచేటని కనీసం ఇప్పటికైనా స్థానిక ఉన్న ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆత్మ విమర్శన చేసుకొని ప్రజలకు అవసరమైన బస్టాండ్ నిర్మించి ప్రజలను కష్టాలను తొలగించాలని లేనివేడల దశలవారీగా బస్టాండ్ నిర్మించే వరకు ఉద్యమాలు కొనసాగు

## బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో బాన్సువాడ నియోజక వర్గంలోని 107 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ 35,41,00,0 ల చెక్కులను పంపిణీ చేసిన



**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి గైనిశంకర్ కోటగిరి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు గారు పాల్గొన్న బాన్సువాడ నియోజక వర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు,లబ్ధిదారులు. మండలాల వారిగా లబ్ధిదారుల వివరాలు.... బాన్సువాడ గ్రామీణ మండలం 21 మంది లబ్ధిదారులకు రూ 5,35,000/- బాన్సువాడ మున్సిపాలిటీ 8 లబ్ధిదారునికి రూ 2,57,500/- బిర్కూర్ మండలం 11 మంది లబ్ధిదారులకు రూ 4,41,000/- నసురుల్లబాద్ మండలం 06 మంది లబ్ధిదారులకు రూ 1,88,000/- కోటగిరి మండలం 08 మంది లబ్ధిదారులకు రూ 3,64,000/- పోతంగల్ మండలం 14 మంది లబ్ధిదారులకు రూ 4,85,500/- రుద్రూర్ మండలం 07 మంది లబ్ధిదారులకు రూ 2,57,000/- వర్ని మండలం 16 మంది లబ్ధిదారులకు రూ 4,87,000/- చందూర్ మండలం 10 మంది లబ్ధిదారులకు రూ 3,35,500/- మోస్రా మండలం 06 మంది లబ్ధిదారులకు రూ 1,90,500/- మొత్తం నియోజక వర్గం లో 107 మంది లబ్ధిదారులకు రూ 35,41,000/-

## పంచాయతీ అభివృద్ధి సూచిక అమలు విధానాలపై అవగాహన

:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్ జూన్25(అక్షర రేఖా న్యూస్): పంచాయతీ రాజ్ కమిషనర్ , జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ అభివృద్ధి సూచిక (పై 2.0)లో పేర్కొన్న అంశాలపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో ,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు , మండల పంచాయతీ అధికారులు ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు ఈ శిక్షణలో గ్రామీణాభివృద్ధికి సంబంధించి క్రింది తొమ్మిది ప్రధాన అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. పేదరికరహిత జీవనోపాధి కలిగిన పంచాయతీ, ఆరోగ్యకర పంచాయతీ, టీబీ ముక్త గ్రామ పంచాయతీ, త్రాగునీటి సరఫరాలో స్వయం సమృద్ధిగల పంచాయతీ, శుభ్రమైన, హరిత పంచాయతీ, స్వయం సమృద్ధిగల మౌలిక సదుపాయాల పంచాయతీ, సామాజికంగా న్యాయంగా రక్షణ పొందిన పంచాయతీ, మంచి పాలన కలిగిన పంచాయతీ, మహిళలకు అనుకూలమైన పంచాయతీ లపై గ్రామ స్థాయిలో మొత్తం 147 సూచికలు (బైనరీ - 65, న్యూమరిక్ 82)పై శిక్షణ ద్వారా అధికారులకు పంచాయతీ అభివృద్ధి సూచిక అమలు విధానాలపై అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మన జిల్లా గ్రామాలు ముందంజలో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా పరిషత్ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా శ్రీరామ్, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపిఓలు పాల్గొన్నారు.

## విద్యార్థులకి మెరుగైన విద్యా భోదించాలి.

ప్రతి పాఠశాలలో 60 రోజుల కార్యాచరణ తప్పక అమలు చేయాలి.

రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన ఆర్జిలను క్షుణ్ణంగా పరిశీలించాలి.

సూర్యాపేట పట్టణంలో జడ్పీ హెచ్ ఎస్, అంగన్వాడీ, తహసీల్దార్, ఆర్ డి ఓ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన.

జిల్లా కలెక్టర్

తేజస్ నంద్ లాల్ పవార్



**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** విద్యార్థులకి మెరుగైన విద్య భోదించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. బుధవారంసూర్యాపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, తహసీల్దార్, ఆర్డివో కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జడ్పీ హెచ్ ఎస్ లోని పదవ తరగతి గది లో జరుగుతున్నా గణితం క్లాస్ ని, 9 వ తరగతి లో జరుగుతున్న బేస్ లైన్ టెస్ట్ లను సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. 60 రోజుల కార్యాచరణ ప్రతి పాఠశాలలో అమలు చేసి ఆగస్టు 15 నాటికి జిల్లాలో తెలుగు చదవటం, రాయటం రాని వారు ఉండవద్దు అని తెలిపారు. బుక్ డిపో, కంప్యూటర్ ల్యాబ్ పరిశీలించారు. కంప్యూటర్ లకి టేబుల్స్ లేవని ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. తదుపరి వంట చేస్తున్న సిబ్బందిని ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడగగా వంట గది కావాలని తెలపగా వెంటనే ప్రతి పాదనలు పంపాలని సూచించారు. చర్చి కాంపౌండ్ లో గల అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి స్టాక్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ వివరాలు పరిశీలించారు. పాలు, గుడ్లు నాణ్యత పరిశీలించి ప్రతి రోజు పిల్లలకి నాణ్యమైన పోషకాహారం సమయం ప్రకారం అందించాలని సూచించారు.పిల్లలను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి తహసీల్దార్ కార్యాలయం, ఆర్డివో కార్యాలయాలను సందర్శించి సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులు పరిశీలించి భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఆర్డివో వేణుమాధవరావు, తహసీల్దార్ కృష్ణయ్య,జడ్పీ హెచ్ ఎస్ హెడ్ మాస్టర్ పద్మ,ఉపాధ్యాయులు సునీత, విస్వజ్ఞ చారి, అంగన్వాడీ టీచర్ పద్మ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అడ్మిషన్లు పెంచాలి

ఎంఈఓ అశోక్ కుమార్



**అలంపూర్, జూన్ 25(అక్షర రేఖ) :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి ఆర్.అశోక్ కుమార్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ మండల పరిధిలోని క్యాథూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను బుధవారం ప్రేయర్ సమయానికి వెళ్లి పరిశీలించారు. క్యాతురు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలు ఎంపీఎస్(బి) క్యాతురు, జిపిఎస్ క్యాతురు, ఎంపీపీ ఎస్ (ఉర్దూ మీడియం) క్యాతురు, జడ్.పి.హెచ్.ఎస్ క్యాతురు పాఠశాలలను ఆయన సందర్శించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రైవేట్ స్కూల్లో చదివే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి మన ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని వారికి వివరించాలని సూచించారు. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పండి నాణ్యమైన విద్య అందిస్తామని తెలియజేయలన్నారు. ఎండిఎం మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం వడ్డించాలన్నారు.అలాగే ఎం పి యు పి ఎస్ కోనేరు, ఎంపీయుపిఎస్ గుందిమల్ల, ఎంపీయుపిఎస్ బైరంపల్లె పాఠశాలలను ఎంఈఓ సందర్శించారు. విద్యరుల సంఖ్య తక్కువ ఉంది ప్రవేట్ పాఠశాల విద్యర్థుల తల్లీదండ్రుల తో మాట్లాడి ప్రభుత్వ స్కూల్ కి వచ్చే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా అవగాహన

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వారం రోజులుగా ప్రజల్లో చైతన్యం.

మాదక ద్రవ్యాల దుర్వినియోగం గురించి విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించిన పోలీస్ అధికారులు.

జిల్లా ప్రజలు, యువత ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి సమాజాన్ని అందిద్దాం.

26వ తేది న జిల్లా కేంద్రంలో జరిగే అవగాహన ర్యాలీ నందు పౌరులు పాల్గొనాలి.

యాంటి డ్రగ్ సోల్జర్ గా నమోదు చేసుకోవాలి.

జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపిఎస్.




అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి
మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగినది అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ అన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనకై పౌరులు, యువత కృషి చేయాలనీ ఎస్పీ పిలుపునిచ్చారు. భావితరాలకు మంచి సమాజాన్ని అందించాలన్న సదుద్దేశ్యంతో జూన్ 26 యాంటీ డ్రగ్ డే ను పురస్కరించుకొని, వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించాం ఇందులో భాగంగా ఈరోజు జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, వాటి వల్ల కలిగే నష్టాల గురించి జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాల కళాశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. యువత మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే నష్టాలను గుర్తెరగాలని, మత్తులో జీవితాలకు చిత్తవుతాయని గుర్తించాలని అన్నారు. జిల్లాలో ఎవరైన గంజాయి వంటి ఇతర మాదక ద్రవ్యాలను వినియోగించిన అక్రమ రవాణా చేసినా, వినియోగించినట్లు గుర్తించినట్లైతే వెంటనే రాష్ట్ర పోలీస్ యాంటి నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ 1908 లేదా సూర్యాపేట జిల్లా కంట్రోల్ రూమ్ 8712686026 నంబర్కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని ఎస్పీ తెలియజేశారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగే అవగాహన ర్యాలీ పౌరులు పాల్గొనాలి అన్నారు. ఈ ర్యాలీ సూర్యాపేట టౌన్ ప్రభుత్వ మెడికల్ కలశాల నుండి ఉ.9 గంటలకు ప్రారంభం అవుతుంది అన్నారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీస్ అధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొని యాంటి డ్రగ్ సోల్జర్ గా నమోదు చేసుకోవాలి అని ఎస్పి తెలిపినారు.


## సమాజ అభివృద్ధికి పాటుపడుతున్న పాత్రికేయులు

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ గవర్నర్ వెంకటేశ్వరరావు




**రాయికల్ అక్షర రేఖ ౨** ప్రజలకు ప్రభుత్వానికి స్వచ్ఛంద సంస్థలకు వారధిగా పనిచేస్తు సమాజ అభివృద్ధికి పాత్రికేయులు పాటుపడుతున్నారని లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు అన్నారు.బుధవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ (జేఏసీ) కార్యాలయానికి అందించిన వాటర్ డిస్పెన్సరీ ని పాత్రికేయులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యలను గుర్తించి వార్త రూపంలో క్రూడీకరించి అటు ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి మార్గదర్శకులు అవుతున్నారని పాత్రికేయులను కొనియాడారు.లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వార్తగా మలిచి ప్రజలకు చేరవేస్తూ మరింత మంది సేవ చేసేందుకు ప్రోత్సహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, మాజీ జడ్ సిలు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య, క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్, కొమ్ముల ఆది రెడ్డి,వాసం ప్రసాద్, కొత్తపెల్లి రంజిత్,బొడ్గం అంజిరెడ్డి, నవీన్, ఏలిగేటి అనిల్, గంట్యాల ప్రవీణ్, బెక్కం తిరుపతి, జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసవి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగన్, పాత్రికేయులు సింగిడి శంకర్, చింతకుంట సాయికుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నా

## రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం



**అక్షర రేఖ జూన్ 25 (చేర్యాల మండల ప్రతినిధి)**జనగామ నియోజకవర్గం. చేర్యాల మండల కేంద్రానికి చెందిన నిరుపేద మైనారిటీ సామాజిక వర్గ కుటుంబానికి గుండె కు సంబంధించిన నాడి సరిగ్గా పనిచేయుట కు కావలసిన పేస్ మేకర్ పరికరం కోసం 3,00,000.రూ(మూడు లక్షల రూపాయలు). అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్.

## మాదక ద్రవ్యాల నిర్ములణ అందరి బాధ్యత



**అక్షర రేఖ జూన్ 25 (చేర్యాల మండల ప్రతినిధి)** యాంటీ డ్రగ్స్ అవేర్నస్ వారోత్సవాల సందర్భంగా బుధవారం మరి ముత్యాల జెడ్ పి ఎస్ ఎస్ లో విద్యార్థులకు ఎస్సై నిరేష్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. డ్రగ్,ఇతర మత్తు పదార్థాల వాడకంతో కలిగే అనర్థాల వినియోగం వాటి దుష్ప్రభావాలు గురించి వివరించారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 25 యూనిట్ల రక్తదానం

కోటగిరి మండల కేంద్రంలోని సంజీవని హాస్పిటల్ లో బోధన్ లైన్స్ క్లబ్ భవాని సభ్యులు అభయ హస్తం ఫౌండేషన్ నిర్వాహకులు బర్ల మధుకర్ జన్మదిన సందర్భంగా లి.



**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి గైని శంకర్ కోటగిరి** ఇండియన్ రెడ్ క్రాస్ నిజామాబాద్ గారి ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు 25 మంది రక్తదానం అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షులు బుస్స ఆంజనేయులు, బోధన్ డివిజన్ రెడ్ క్రాస్ అధ్యక్షులు లయన్ బసవేశ్వర రావు, రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, జిల్లా రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులు గోగినేని హనుమంతరావు, ఏఎంసీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు, ఎంపీటీసీ కొట్టం మనోహర్, మాజీ సర్పంచ్ స్వరూప , మండల రెడ్రాస్ అధ్యక్షులు అంగర్గా వెంకటేశం, రెడ్ క్రాస్ సభ్యులు బర్ల రవి, లైన్స్ క్లబ్ ఆఫ్ భవాని పావులూరి వెంకటేశ్వరరావు, గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు..



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జూన్ 25(అక్షర రేఖా న్యూస్):** దర్శ అమావాస్య ను పురస్కరించుకొని ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ. శ్రీ శంబిపూర్ రాజు గారు.. వీరికి సాధారంగ స్వాగతం పలికిన మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ ఆరేళ్ళ. మల్లికార్జున్ గౌడ్ , ఏడుపాయల దేవాలయ మాజీ చైర్మన్ శ్రీ పట్లోల్ల విష్ణువర్ధన్ రెడ్డి. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు వారికి అందదేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్లు మరియు యువ నాయకులు ఎల్లపూర్ అజయ్ ,అంతోల్ల అభిలాష్ ,కసాపురం కిరణ్ , చేదల అరుణ్ , భువన చంద్ర తదితరులు ఉన్నారు.

# సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కుల పంపిణీ

**జగిత్యాల్ జిల్లా, జూన్25 (అక్షరరేఖ న్యూస్)** బీర్ పూర్ మండలానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 6 లక్షల రూపాయలను, 50మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 50 లక్షల 5వేల రూపాయల విలువగల చెక్కులను బీర్ పూర్ మండల రైతు వేదికలో పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ రోల్లవాగు ప్రాజెక్ట్ పూర్తికి నిరంతరం కృషి చేస్తా. అటవీ పర్యావరణ అనుమతుల విషయం లో ఆలస్యం కారణం. రాష్ట్ర ,కేంద్ర స్తాయి ఉన్నత స్థాయి అటవీ అధికారులు సువర్ణ,త్రినాథ రావు గార్ల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లడం జరిగింది... ఎంపీ అరవింద్ దృష్టికి విషయాన్ని తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఇరిగేషన్ రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ సెక్రటరీ రవి నాయక్ గారిని కలిశారనీ,త్వరలో స్పష్టత వస్తుందని అన్నారు. అనుమతులు కావాలని అన్నారు. కనీస పరిజ్ఞానం లేకుండా కొందరు కావాలని రోల్లవాగు ప్రాజెక్ట్ పై రాజకీయం చేస్తున్నారని, రోల్లవాగు పూర్తి కోసం, రైతులకు న్యాయం కోసం కృషి చేస్తున్నామని ప్రజలు గమనించాలని కోరారు. బీర్పూర్ మండలానికి నాణ్యమైన వైద్యం కోసం 1 కోటి 50 లక్షలతో హాస్పిటల్ నిర్మాణం. బాలికల కోసం కస్తూర్బా గాంధీ విద్యలయం మంజూరు చేయటం జరిగింది.శాశ్వత భవన నిర్మాణం కోసం త్వరలో నిధులు మంజూరు కు కృషి చేస్తానని అన్నారు బీర్ పూర్ మండలం లో అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తాం. రాష్ట్రంలోనే అత్యధిక స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల ను జగిత్యాలకు మంజూరుకు కృషి చేస్తాం.. దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి సంక్షేమం నిరంతరం కొనసాగుతుంది. పాఠశాల ఏకరూప దుస్తులు సంఘాల ఆర్థిక బలోపేతంకోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గురుకుల విద్యార్థుల కోసం నాణ్యమైన భోజనం అన్నారు. ఈ కార్యక్రమంలో కే డి సి సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,ఎమ్మార్వో సుజాత, ఎంపీడీవో



లచ్చాలు, పాక్స్ చైర్మన్ నవీన్ రావు,మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,ఉప సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ చైల్డ్ ఉమెన్ శాఖ మంత్రి సీతక్కకు ఆర్ పి ల సమస్యలను పరిష్కరించాలంటూ వినతిపత్రం అందజేసిన ఆర్ పి లు

అన్నపర్తి రాణి

**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** తెలంగాణ పట్టణ పేదరిక నిర్మూలన సంఘం మెప్మా సంస్థ లో పనిచేస్తున్న ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సూర్యాపేట ఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షురాలు అన్నపర్తి రాణి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివాసి శిక్షణ తరగతులకు హాజరైన పంచాయతీరాజ్ చైల్డ్ ఉమెన్ శాఖామంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి ఆర్పీల సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు ఆర్పీల విషయాలను తెలియజేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్పీలు సుమారుగా 6 వేల మంది ఆర్పీలుగా పని చేస్తున్నారని ప్రభుత్వం వారికి నెలకిఆరువేల రూపాయలు నెలకు జీతం అందిస్తున్నారని ఇప్పుడున్న పరిస్థితుల్లో 6000 రూపాయలతో కుటుంబం గడవాలంటే ఆర్పీల చాలీచాలని జీవితాలతో అరకొర పరిస్థితి నిర్వహిస్తున్న ఆర్పీల కుటుంబ జీవనం సాగాలంటే ఎంతో గండంగా ఉందని వారు మంత్రి సీతక్కకు మొరపెట్టుకున్నారు అదేవిధంగా ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆర్పి లకు హెల్త్ కార్డులు పే స్కేలు 18 వేల రూపాయలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖలో ఇంద్ర మహిళ నిర్మాణంలో నిరుపేదలైన ఆర్పి లను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని మంత్రి సీతక్కను కోరారు ఈ కార్యక్రమంలో ఆర్పీలు మంత్రాల పద్మ, గోనే విజయమ్మ,రహేన, కప్పల పద్మ,ఎస్ కే మీరా, పల్స విజయ, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణాల ప్రక్రియ వేగవంతం కావాలి త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జూన్ 25(అక్షర రేఖా న్యూస్):** బుధవారం నిజాంపేట మండల నందిగామ గ్రామంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి మండలంలో ఇందిరమ్మ గృహ నిర్మాణాల తీరు, అంగన్వాడి సెంటర్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారి సొంతింటి కల నెరవేర్చాలని ఇందిరమ్మండ్ల పథకం ప్రవేశపెట్టిందని ప్రొసిడింగ్ పొందిన లబ్ధిదారులు వేగంగా ఇండ్లు కట్టుకోవాలన్నారు దశలవారీగా బిల్లులు ఎకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 9,000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 2500 ఇండ్లు గ్రౌండింగ్ చేయడం జరిగిందని, మిగిలిన లబ్ధిదారులు త్వరగా ముందుకు వచ్చి ఇండ్ల నిర్మాణ ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై దృష్టి సారించిందని తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో బేస్మెంట్ పూర్తి చేసిన వారికి ఒక లక్ష రూపాయలు వెంటనే లబ్ధిదారులు ఎకౌంట్లో జమ అవ్వడం జరుగుతుందన్నారు. మొదటి విడతలో జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీలో గుడిసెలలో నివాస ఉంటున్న అత్యంత నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ పథకం వర్తింపజేశామన్నారు, రెండో ప్రాధాన్యతగా పెంకుటింట్లో నివాసం ఉంటున్న వారిని పరిగణలోకి తీసుకున్నామన్నారు ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు లబ్ధి దారుల ఖాతాలో జమ చేస్తుందన్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్ పరిశీలించి పిల్లల ఎదుగుదల, పోషకాహారం, అలాగే కేంద్రాల నిర్వహణను పరిశీలించారు.రికార్డులను పరిశీలించి, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందజేస్తున్న పౌష్ఠికాహారంపై వాకబు చేశారు. చిన్నపిల్లలకు, బాలింతలకు మెనూలో కోడిగుడ్డు అందిస్తున్నారా లేదా అనే విధానాన్ని స్వయంగా పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత తాసిల్దార్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ల ను ఆకస్మికంగా తనిఖీ

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జూన్ 25(అక్షర రేఖా న్యూస్):** జిల్లా ఎస్.పి డి. వి శ్రీనివాస రావు గారు పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించారు. అక్కడి పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్.ఐ లు జిల్లా ఎస్.పి గారికి వివరించారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న జిల్లా ఎస్.పి గారు అక్కడి అధికారులకు పలు సూచనలు చేస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించాలని పోలీస్ స్టేషన్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా ఎస్.పి డి.వి. శ్రీనివాస రావు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు పెండింగ్లో తీవ్రమైన నేరాల సి.డి ఫైల్స్, స్థిరాస్థి చోరీలు, ప్రస్తుత స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని సిబ్బంది అంకితభావంతో విదులు నిర్వర్తించాలని కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు.అదేవిదంగా సీసీ కెమెరాల పని తీరు గురించి ఎసై గారికి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట కొత్త



సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియామాలు పాటించాలని తాగి వాహనాలు నడపవద్దని అన్నారు. అలాగే బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మరియు డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ గారు స్టేషన్ అధికారులకు సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీయస్పీ శ్రీ. నరేందర్ గౌడ్ గారు మరియు రామాయంపేట్ సిఐ శ్రీ వెంకట రాజా గౌడ్ గారు మరియు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీ. సందీప్ రెడ్డి గారు సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్లకొండ వంతెనని పూర్తిచేయండి.

కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి వినతిపత్రం ఇచ్చిన అర్జుల సుధాకర్ రెడ్డి

సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**తరిగొప్పుల (అక్షరరేఖ) జూన్:25** చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ మాజి అధ్యక్షుడు అర్జుల సుధాకర్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలువడం జరిగింది. తదనంతరం జనగామ నుండి హుస్నాబాద్ వెల్లే ప్రదాన రహదారిలో వడ్లకొండ, గానుగుపాడు మధ్య నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు ఆగిపోవడంతో ప్రయాణీకులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రికి తెలియజేసారు. ఈ విషయామై స్పందించిన మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆర్ ఎన్ బీ చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్ కి ఫోన్ చేసి పెండింగ్ లో ఉన్న వంతెన నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు.అడగగానే సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన సుధాకర్ రెడ్డి.

## బిజెపి విధానాలు దేశానికి ప్రమాదకరం...

ప్రజాస్వామ్యాన్ని అపవాస్యం చేస్తున్న మోడీ...




**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బిజెపి విధానాలు దేశానికి ప్రమాదకరమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు విమర్శించారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో సిపిఎం పార్టీ సూర్యాపేట నియోజకవర్గస్థాయి శిక్షణ తరగతులలో ఆయన మాట్లాడుతూఅనేక పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులను దేశంలో బిజెపి ప్రభుత్వం కాల రాస్తు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పనంగా కట్టబెడుతుందని ఆరోపించారు. దేశంలో ఆర్ఎస్ఎస్ ఎజెండాను బిజెపి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఓట్ల కోసం మోడీ ప్రభుత్వం కులాల మధ్య, మతాల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తుందని అన్నారు. 2026 మార్చి వరకు దేశంలో నక్సలిజంన్ని నిర్మూలిస్తామని పదే పదే ప్రకటనలుచేస్తు నరమేధం సృష్టిస్తూ మావోయిస్టులను కాల్చి చంపి వేస్తున్నారని అన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టు పార్టీ చెబుతున్న కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో చర్చలు జరపకుండా ఏకపక్షంగా కాల్పులకు తెగబడుతుందన్నారు. పాకిస్తాన్ తో మాత్రం తో చర్చలు జరుపుతామని ప్రకటించిన మోడీ ఈ దేశ పౌరులైన మావోయిస్టులతో ఎందుకు చర్చలకు సిద్ధం కావట్లేదని ప్రశ్నించారు. బిజెపి తప్పుడు పద్ధతులను ప్రశ్నిస్తే దేశద్రోహం కేసులు పెడుతున్నారని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రతి ఆరోపణలు చేసుకుంటూ కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సాధించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మతం-మతోన్మాదం అనే అంశంపై సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు క్లాసునుబోధించారు. ఈ శిక్షణ తరగతులలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, వేల్పుల వెంకన్న, మేకనబోయిన శేఖర్, వీరబోయిన రవి,సిపిఎం పార్టీ మండల పట్టణ కార్యదర్శి లు గుంజ వెంకటేశ్వర్లు, వల్లపు దాసు సాయికుమార్, చిట్లంకి యాదగిరి పాల్గొన్నారు.

# కోటగిరి లో రేపు పాలభిషేకం

**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి గైని శంకర్ కోటగిరి** బుదవారం రోజు నా ఉదయం కోటగిరి మండల కేంద్రము లో అంబేద్కర్ విగ్రహం దగ్గర రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా సాయం కింద రైతుల ఖాతాలో రైతు భరోసా సాయం అందజేసినందుకు బుదవారం రోజు నా ఉదయం 10 గంటలకు కిసాన్ కేత్ కోటగిరి మండల అధ్యక్షులు బోధన్ ఆనంద్ గారి ఆధ్వర్యం రైతులతో కలసి ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి గారి మరియు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాలు పోచారం శ్రీనివాస్ రెడ్డి గారి తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు గారి చిత్ర పటాలకు పాలభిషేఖం నిర్వహించనున్నారు కావున కోటగిరి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఎంసీ చైర్మన్ మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు మా



యొక్క మనవి

## శ్రీ అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్టులో అనాధలకు అన్నదానం

**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** సూర్యాపేట ప్రముఖ వైద్యులు, ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ ఊర రామమూర్తి జన్మదిన సందర్భంగా బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ అనాధ, వృద్ధుల వికలాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామమూర్తి స్వయంగా పాల్గొని అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, నిమ్మల వెంకన్న,



బైరబోయిన శ్రీనివాస్, ఊరగాయత్రి ఆశ్రమ నిర్వాహకురాలు దేవరకొండ వనజ తదితరులు పాల్గొన్నారు.

## వారానికి రెండు పాఠశాలలు సందర్శించాలి

: రేవంత్

రాష్ట్రంలో విద్యావ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని రేవంత్ అధికారులను ఆదేశించారు.



**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి శంకర్ కోటగిరి** జిల్లాల్లోని అధికారులు వారానికి 2 పాఠశాలలను సందర్శించాలని విద్యాశాఖ సమీక్షలో సూచించారు. ఈ ఏడాది పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు నిర్మించాలని చెప్పారు. మధ్యాహ్న భోజనం తయారీకి సోలార్ కిచెన్ల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. టెన్త్ పాసైన విద్యార్థులు కచ్చితంగా ఇంటర్లో చేరేలా చూడాలని తెలిపారు.

## వెంటనే స్థానిక సంస్థ ఎన్నికలు జరపాలి


**సికింద్రాబాద్ :** బీసీల కోటా నిర్ణయించకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం పై ప్రభుత్వం సమాధానం చెప్పాలని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ సూటిగా ప్రశ్నించారు. రాజకీయాలకు ఆస్కారం లేకుండా మీనమేషాలు లెక్కపెట్టకుండా వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే స్థానిక సంస్థలు మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ లలో పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఓల్డ్ బోయిన్ పల్లి పరిధిలోని ఆర్ఆర్ నగర్, హెచ్ఏఎల్ కాలనీతో పాటు ఇతర కాలనీలలో ఎంపీ ఈటల రాజేందర్ పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్లోని అనేక ప్రాంతాలలో గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ప్రజలకు హైడ్రా నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని అన్నారు. హైడ్రా చేస్తున్న పనులు కొన్ని హర్షణీయమైనప్పటికీ పేదలకు హాని చేయకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ నాయకులు తిరుపతి యాదవ్, సంతోష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత ను పాటించాలి జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల :** ప్రస్తుతం వర్షాకాలం దృష్టి లో ఉంచుకొని పాఠశాల ఆవరణలో పరిశుభ్రత ను పాటించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ విద్యా శాఖ అధికారులు సూచించారు. బుధవారం జిల్లా లోని కొడిమ్యాల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సంధర్భంగా పాఠశాలలో పరిశీలించి పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. తప్పనిసరిగా పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, శుభ్రంగా ఉంచాలని అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని, గ్యాస్ పొయ్యి మీదనే చేయాలని వంట సరుకులను ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు ఆదేశాలు జారీ చేశారు . పాఠశాలలోని తొమ్మిదవ తరగతిలోని హిందీ సబ్జెక్టును బోధించే ఉపాధ్యాయుల విధానము విద్యార్థులకు బోధించే విధానంను విద్యార్థులతో కూర్చొని పరిశీలన చేశారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు.ఆనంతరం మండలం కేంద్రంలోని

## మీలా ఆయాలు సాధించాలి

సూర్యాపేట




**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** సుధాకర్ పీవీసీ అధినేత, కాంగ్రెస్ నాయకులు మీలా సత్యనారాయణ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలోని పీవీసీ కార్యాలయంలో మీలా సత్యనారాయణ 6వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సూర్యాపేట పేరును దేశంలోనే గుర్తుండేలా వ్యాపారం చేస్తూ అనేక మందికి జీవనోపాధి కల్పిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీవీసీ ఎండీ మీలా మహదేవ్, నాయకులు చింతమల్ల రమేష్, కర్ణాకర్, రాంబాబు, జావిద్ బేగ్, సాయినేత, శర్మ, చంద్రమోహన్, శ్రీధర్, సుధాకర్ పీవీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సుధా బ్యాంకులో..సుధా బ్యాంకు చైర్మన్ దివంగత మీలా సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా సుధా బ్యాంకులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంకు ఎండీ పెద్దిరెడ్డి గణ?ష్, చంద్రశేఖర్, గండూరి శంకర్, పెద్దిరెడ్డి రాజా, గాలి శ్రీను, అంజన్ ప్రసాద్, ఇరిగి కోటేశ్వరి, మధు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ.. ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం

ఈరోజు భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు. ఎమర్జెన్సీ.. ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్ పార్టీ అని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తఎందన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిని, ఆ కాలంలో జరిగిన అన్యాయాలను ప్రజలకు గుర్తుచేస్తోంది. ప్రజలు ఆ చీకటి రోజులను మర్చిపోలేదు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీ లోపు జరిపించాలని ఇచ్చిన తీర్పు, ప్రజాస్వామ్యాన్ని అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక చెంపబెట్టు లాంటిదన్నారు. భారతీయ జనతా పార్టీ తొలి నుంచి ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉంది. 73వ, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు అధికారాలు, నిధులు కల్పించిన ఘనత భారతీయ జనతా పార్టీదే. కానీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో గత 18 నెలలుగా స్థానిక ఎన్నికలు జరపకపోవడం అప్రజాస్వామికమని విమర్శించారు. ప్రజా ప్రతినిధి లేకపోవడం వల్ల గ్రామాల్లో ఎక్కడికక్కడ అభివృద్ధి కుంటు పడింది. కనీస సౌకర్యాలు లేవు. అభివృద్ధి కుంటుపడిందన్నారు.గతంలో ఉన్న సర్పంచులు స్థానిక ప్రజల ఒత్తిడితో అభివృద్ధి పనులు చేపట్టినా ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వల్ల వారు ఆర్థికంగా నష్టపోయారు. కొందరు తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు. కాంగ్రెస్‌కు ప్రజాస్వామ్యంపై గౌరవం లేదని, ప్రజా తీర్పును లెక్కచేయని నియంతృత్వ ధోరణితో పనిచేస్తోందని ఇప్పుడు హైకోర్టు తీర్పుతో మరోసారి ప్రజలకు స్పష్టం అయిందన్నారు. భారతీయ జనతా పార్టీ తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని అసమర్థతను, వైఫల్యాలను, మోసాలను నిలదీస్తూనే ఉన్నాం.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో కూడిన స్థానిక సంస్థల ఎన్నికలను



వెంటనే నిర్వహించాలని కుమార్ డిమాండ్ చేసారు.కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా మేలుకుని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం 42% బీసీ రిజర్వేషన్‌ను స్థానిక సంస్థల్లో అమలు చేస్తూ వెంటనే ఎన్నికలు నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఇది సర్పంచ్ ఎన్నికలైనా, ఎంపీటీసీ, జెడ్పీటీసీ లేదా మున్సిపల్ ఎన్నికలైనా కావచ్చు ప్రజాస్వామ్యబద్ధంగా నిలకడగా కొనసాగాలి.ప్రత్యేక అధికారుల ద్వారా వ్యవస్థ నడిపించినా, వారే ప్రజాప్రతినిధులుగా పనులు చూస్తున్నా, ఆ గ్రామాల్లో లేదా పట్టణాల్లో సమస్యలు పరిష్కారమవడం లేదు. ఎన్నికల ద్వారా ఎన్నుకోబడిన నాయకులే ప్రజల కోసం బాగా పనిచేస్తారు. రాజ్యాంగ పుస్తకం పట్టుకుని తిరిగే కాంగ్రెస్ నాయకులు.. అసలైన ప్రజాస్వామ్య పరిరక్షులు అని చెప్పుకుంటున్న మీరు హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనిడిమాండ్ చేసారు..ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చరిత్ర కలిగిన పార్టీది. 50 ఏళ్ల క్రితం విధించిన ఎమర్జెన్సీలో కాంగ్రెస్ పార్టీ ఎలా 21 నెలల పాటు ప్రజలను వంచించిందో దేశం మొత్తం చూసింది.ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన అప్పటి జనసంఘ్ నాయకులు, బిజెపి నాయకులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు జైళ్లకు పోయారు. ఆ తత్వమే ఇప్పుడు తెలంగాణలోనూ కొనసాగుతోంది.భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్యం పట్ల పూర్తి నిబద్ధతతో, స్థానిక సంస్థల బలోపేతం కోసం నిరంతరం పోరాడుతోంది. గ్రామీణ అభివృద్ధి కోసం గళమెత్తింది. ఎన్నో పోరాటాల తరువాత ఈ రోజు హైకోర్టు తీర్పు వచ్చింది. తీర్పు ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే 42% బీసీ రిజర్వేషన్ అమలు చేసి, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా నిర్వహించాల్సిందేనని ఎస్.కుమార్ డిమాండ్ చేసారు.

# ఇవాళ్టి నుంచే ఆషాఢ బోనాలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ లో ఆషాఢ బోనాల సందడి మొదలైంది. తొలిబోనం గోల్గొండ జగదాంబికకు సమర్పించన్నారు. జూన్ 26 ఆషాఢ మాసం ప్రారంభమవుతుంది.. ఆషాడంలో వచ్చే తొలి గురువారం లేదా ఆదివారం రోజు బోనాల సంబురం ప్రారంభమవుతుంది. ఈ ఏడాది ఆషాఢ మాసం జూన్ 26 గురువారం నుంచి ప్రారంభమవుతోంది. ఈ నెల మొత్తంమీద వచ్చే గురువారం, ఆదివారాల్లో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటూరు. ఏటా ఉత్సవాలు ప్రారంభమయ్యేది గోల్కొండ శ్రీ జగదాంబ అమ్మవారి సన్నిధి నుంచే. జూలై 13 ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కి భక్తులు బోనాలు సమర్పించనున్నారు. జూలై 20న పాతబస్తీ బోనాలు జరుగుతాయి. జూలై 21న జరగనున్న ఘటాల ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయి. బోనాల షెడ్యూల్ లో భాగంగా జూన్ 26 గురువారం తొలిపూజ, జూన్ 29 ఆదివారం రెండో పూజ, జూలై 3 గురువారం మూడో పూజ, జూలై 6 ఆదివారం నాలుగో పూజ, జూలై 10 గురువారం ఐదోపూజ, జూలై 13 ఆదివారం ఆరో పూజ, జూలై 17 గురువారం ఏడో పూజ, జూలై 20 ఆదివారం ఎనిమిదో పూజ, జూలై 24 గురువారం తొమ్మిదవ పూజ జరగనుంది.

జూన్ 26 గురువారం గోల్కొండ నుంచి మొదలు

గోల్కొండ జగదాంబిక అమ్మవారికి సమర్పించే మొదటి బంగారు బోనంతో ఆషాఢ మాస బోనాల జాతర ప్రారంభమవుతుంది. మొదటి రోజు లంగర్‌హౌజ్ చౌరస్తా నుంచి తొట్టెల ఊరేగింపు , చోటాబజార్‌లోని ఆలయ పూజారి ఇంటి నుంచి అమ్మవారి విగ్రహం, బంజారాదర్వాజ నుంచి మొదటి బోనం ఊరేగింపు జరుగుతుంది. ఇవన్నీ గోల్కొండ కోటకి చేరుకున్నాక ఆలయం ట్రస్టు ఆధ్వర్యంలో



ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బోనం సమర్పిస్తారు. భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు సప్తమాతృకలకు సమర్పించే బంగారు బోనంలో భాగంగా తొలిబోనం జగదాంబికకు సమర్పిస్తారు. తెలంగాణలో బోనాల ఉత్సవాల్లో భాగంగా ఏటా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మకు కూడా బోనం సమర్పిస్తారు. ఈ ఏడాది జూన్ 29న దుర్గమ్మకు బోనం సమర్పిస్తారు. ఇది రెండో బోనం అవుతుంది. జూలై 3 గురువారం బల్కంపేట అమ్మవారికి బోనం సమర్పిస్తారు..ఇదో మూడో బంగారు బోనం. జూలై 4 శుక్రవారం రోజు జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లికి నాలుగో బంగారు బోనం సమర్పిస్తారు.శుక్రవారం పెద్దమ్మకు చాలా ప్రత్యేకమైన రోజు. జూలై 10 గురువారం రోజు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారు..ఇది ఐదో బంగారు బోనం. జూలై 15 చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారికి, జూలై 17న లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారికి బంగారు బోనం సమర్పిస్తారు.ఈ ఏడాది బోనాల ఉత్సవాల కోసం తెలంగాణ ప్రభుత్వం 20 కోట్ల నిధులు మంజూరు చేసింది.

# మాదక ద్రవ్య రహిత తెలంగాణను నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**జగిత్యాల :** మాదక ద్రవ్య రహిత తెలంగాణను నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం రోజున హైదరాబాద్లోని నక్లెస్ రోడ్డు జలవిహార్ నుండి పీవీ నరసింహ రావు విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ మైనార్టీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు,అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసి పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం ఒకటనీ, మాదకద్రవ్యాల వాడకం ముఖ్యంగా యువతలో రోజురోజుకు విస్తృతంగా వ్యాపిస్తుందనీ, మాదకద్రవ్యాల దుర్విని యోగాన్ని అరికట్టడానికి ప్రభుత్వం అనేక చట్టాలని రూపొందించిదని, మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణకు, కేంద్ర సామాజిక న్యాయం మరియు నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ డ్రగ్ డిమాండ్ రిడక్షన్(ఎన్ఏపిడీడీఆర్) జాతీయ కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించిందనీ,ఈ కార్యాచరణ ప్రణాళిక అమలుకు గాను కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నదనీ,రాష్ట్రంలో డ్రగ్స్ మహమ్మారి నిర్మూలనకు దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్



వ్యక్తుల సాధికారత శాఖ "మిషన్ పరివర్తన" అనే పటిష్టమైన ప్రణాళికను రూపొందించిందనీ మిషన్ పరివర్తన తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో తో కలిసి తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తుందని,"మిషన్ పరివర్తన" కార్యక్రమం క్రింద తెలంగాణ రాష్ట్రములో నలుమూలల వివిధ అవగాహనా కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడం కోసం (66) కమ్యూనిటీ ఎడ్యుకేటర్స్ నియమించబడ్డారనీ,ఇప్పటివరకు 3954 పాఠశాలలు/కళాశాలలో మరియు 494 గ్రామాలలో 2956అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయని,ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా 2,07,232 మందికి మత్తు ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం జరిగిందనీ,తెలంగాణలో అబ్జర్వేషన్ హోమ్ పిల్లల సంక్షేమం కోసం ప్రప్రథమంగా ప్రభుత్వ నిర్వహిత డీ-అడిక్షన్ సెంటర్ ప్రారంభం కావడం గర్వకారణమని, దీని ద్వారా మాదక ద్రవ్యాలకు బానిసైన పిల్లల కుటుంబాలకు అవగాహన పెంచడం,పిల్లల పునరావాసంలో కీలక పాత్ర పోషించడానికి మార్గదర్శకతను అందిస్తున్నారనీ,త్వరలోనే ఈ డీ-అడిక్షన్ సెంటర్ లను అన్ని అబ్జర్వేషన్ హోమ్ లలో ఏర్పాటు చేయడానికి కృషి చేయడం జరుగుతుందనీ,అలాగే (4) కేంద్ర జైళ్లలో చెర్లపల్లి, నిజామాబాద్, హైదరాబాద్ (చంచల్గూడ), సంగారెడ్డి లోని జైళ్లలో డీ-అడిక్షన్ సెంటర్లు త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నామనీ, మాదక ద్రవ్యాలకు బానిసలైన వారికి చికిత్స అందించడం కొరకు త్వరలోనే 23 జిల్లాల్లోని జిల్లా ఆసుపత్రులలో చికిత్సా కేంద్రాలు త్వరలో స్థాపించనున్నామని,మాదకద్రవ్యాల దుర్వినియోగం పై సమాజంలో అవగాహన పెంచేందుకు మొట్ట మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రములోని 33 జిల్లాలో వారం రోజుల పాటు అనగా 20 జూన్ నుండి 26 జూన్ వరకు వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,ఈ అంతర్జాతీయ దినోత్సవం విజయవంతము చేయుటకు జిల్లా కలెక్టర్లు లందరు పోలీసు శాఖ,ఎక్సైజ్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ,విద్యాశాఖ, కమ్యూనిటీ ఎడ్యుకేటర్స్ డి-అడిక్షన్ సెంటర్ల సమన్వయముతో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,యువత మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులుగా మారకుండా, తమ లక్ష్యాలను సాధించడంలో నిమగ్నమై, మాదక ద్రవ్య రహిత తెలంగాణను నిర్మించడంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

## పెద్దవాల్గోట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన

ఎంపిడిఓ మనోహర్ రెడ్డి

సెక్రటరీ మాలవత్ రాజు నాయక్



**అక్షర రేఖ న్యూస్ (జూన్ 25 నిజామాబాద్ (ప్రతినిధి)** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో ఎంపీడీవో మనోహర్ రెడ్డి బుధవారం రోజున ఇందిరమ్మ ఇండ్లను పరిశీలన చేయడం జరిగింది . ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. బేస్మిట్ వరకు పూర్తి చేసిన వారికి ప్రతి సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అకౌంట్ లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఎంపిడిఓ వెంట పంచాయతి కార్యదర్శి మాలావత్ రాజు నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## మాచారెడ్డి మాదకద్రవ్యాల దుర్వినియోగం పై అక్రమ రవాణా అవగాహన




**మాచారెడ్డి మండల్ అక్షర రేఖకామారెడ్డి జిల్లా ప్రతినిధి ఓబుల్ రెడ్డి జూన్ 25** కామారెడ్డి జిల్లా సూపర్ పోలీస్ రాజేష్ చంద్ర ఆఫీస్ ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందం మాచారెడ్డి ప్రభుత్వ హై స్కూల్ లో బుధవారం మాచారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా షీ టీం సభ్యులు పాల్గొని సీటింగ్స్ నెంబర్ 8712686094 సంపాదించాలన్నారు డ్రంక్ అండ్ డ్రైవ్ సెల్ఫోన్ డ్రైవింగ్ మాధక ద్రవ్యాలు గంజాయి డ్రగ్ సేవించి పట్టుకుంటారని తెలిపారు

## మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించడానికి విచ్చేస్తున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల్ అక్షర రేఖ ప్రతినిధి ఓబుల్ రెడ్డి జూన్ 25** కామారెడ్డి జిల్లా నాచారెడ్డి మండల కేంద్రంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని ప్రారంభోత్సవానికి గురువారం ముఖ్యఅతిథిగా ఏఐఎస్సి కార్యదర్శి విశ్వనాథ్ ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ మాచారెడ్డి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాసిలాల్ నాయక్ ఈ సమావేశంలో తెలిపారు

## ఐసీసీ జనరల్ సెక్రటరీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, లి.




అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి గైని శంకర్ కోటగిరి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో..., ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్ష పదవి నియామక పత్రాన్ని తీసుకున్న ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ లకావత్ ధన్వంతి.

## రైతు భరోసా రూపాయలు 306 కోట్ల జమ



**కామారెడ్డి జిల్లా అక్షయ లేకపోతే ఓబుల్ రెడ్డి జూన్ 25** రైతు భరోసా పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 306.48 కోట్లు నిధులను రైతులు కాజాలు ఖాతాలో జమ చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తిరుమల ప్రసాద్ తెలిపారు జిల్లాలోని 3 0 3 944 మంది రైతులు ఖాతాలో నిధులు జమ చేసినట్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు బాన్సువాడ నియోజకవర్గంలో 32237 మంది రైతులకు 28.3 కోట్లు జుక్కల్ నియోజకవర్గం లో 94006 మంది రైతులకు106.55 కోట్లు కామారెడ్డి నియోజకవర్గంలో 107023 మంది రైతులకు 65.54 కోట్లు నిధులను రైతుల ఖాతాలో స్పష్టం చేశారు.

## ఈరోజు మన పోతంగల్ వాస్తవ్యులు సినియర్ పార్టీ కార్యకర్త కీర్తశేషులు వీణ స్త్రష్టబలబ



**దీష్టుఊ గారు లి** అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి శంకర్ కోటగిరి మధ్యాహ్నం ఆకాల మరణం చెందినారు వీరి అంత్యక్రియలు ఉదయం 10-00గంట పోతంగల్ లో జరుగును, అంత్యక్రియము లో ఉదయం, 7 -30 గంటలకు శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు పాల్గొనున్నారు. ఆ భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన. ????ఓం శాంతి

# ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి.


హాస్పిటల్లో ఖాళీలు ఉన్న పోస్టులు వెంటనే నియమించాలి.

– కొత్తపల్లి రేణుక సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి



**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్ అనేక రకాల సమస్యలకు నిలయం అయిందని, ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్పటల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి, కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ హాస్పిటల్ కు వచ్చిన రోగులకు అన్ని రకాల మందులు లభించడం లేదని, చాలా రకాల మందులు బయట మెడికల్ షాప్ లలో కొనుక్కోవాల్సి వస్తుందని, బయటి మెడికల్ షాపులలో ఉన్న రేట్లకు నిరుపేదలు కొనుగోలు చేయలేక అనేక రకాల అవస్థలు పడుతున్నారని ఆమె ఆవేదన చెందారు. అదేవిధంగా స్కానింగ్ చేసుకున్న రోగులను రిపోర్టుల కొరకు రోజుల తరబడి హాస్పిటల్ చుట్టూ తిప్పుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఈసీజీ చేసే టెక్నీషియన్ లేకపోవడంతో అక్కడ ఉన్న వార్డ్ బాయ్ లతో ఈసీజీ చేస్తున్నారని, దానితో ఫలితాలు తారుమారుగా వస్తున్నాయని ఆవేదన చెందారు. పరిసరాల పరిశుభ్రత పాటించకపోవడం వలన దోమలు ఈగలు జబ్బు మంటున్నాయని ఆరోపించారు. మహిళలకు ఇంజక్షన్ చేసే గదిలో ఎలాంటి రక్షణ లేదని అన్నారు. హాస్పటల్లో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అవి ఖాళీగా ఉండటం వలన ఉన్న సిబ్బందిపై అధిక భారం పడటమే కాకుండా, రోగులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కావున ఈ అన్ని రకాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. లేని ఎడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్,అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, జిల్లా కమిటీ సభ్యులు అంబటి బిక్షం, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, జిల్లా కోశాధికారి మోటకట్ల జయమ్మ , పావని,లక్ష్మి, ఐతరాజు పద్మ, కట్టా కల్పన, బీమనపల్లి పద్మ,శ్యామల, నాగేంద్ర, పార్టీ మోహన్,నారాయణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్



ఈ రోజు మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకి మంజూరు ప్రతాలు ఇవ్వడానికి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వసంత గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ గారు విచ్చేసి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,మాజీ మేయర్ శాంతి కోటేశ్ గౌడ్ గార్లతో,పాటు మాజీ కార్పొరేటర్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,పలువురు నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకి మంజూరు ప్రతాలు అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని బట్టి లబ్దిదారులకు ప్రతి సోమవారం చెల్లింపులు జరుగుతున్నాయని,మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడతల్లో ఇందిరమ్మ లబ్దిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోని జమ చేస్తున్నాం.బేస్మెంట్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు,గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత 1లక్ష25 వేలు,స్లాబ్ పూర్తయిన తర్వాత 1లక్ష75 వేలు,మిగిలిన పనులు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు విడుదల చేస్తున్నారని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం మన నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని,పలు ఇండ్లు నిర్మాణాలు జరుగుతున్నాయని,మిగతా ఇండ్లను కూడా త్వరలో ప్రారంభించి పూర్తి చేయాలని లబ్ధిదారులకు తెలియజేశారు,పలు సాంకేతిక కారణాల వల్ల కొంతమందికి ఇండ్లు రాలేవని,ఇది నిరంతర ప్రక్రియ అని,ఇంకా అర్హులైన వారు ఎవరు ఉన్న వారందరికీ ఇండ్లు కేటాయించడానికి కృషి చేస్తామని తెలిపారు.

## గోడౌన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూన్ 25** ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గం ముచ్చర్ల లోని గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ఆకస్మికంగా తనకి చేశారు.గోడౌన్ మిల్లర్లు అప్పగిస్తున్న సన్న బియ్యాన్ని నిల్వ చేస్తున్నారు..ఈ సన్న బియ్యం రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లును వారు క్షుణ్ణంగా పరిశీలించారు. .ఎగుమతులు దిగుమతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.. గోడౌన్ లో ఉన్న స్టాప్ రిజిష్టర్ ను తనిఖీ చేశారు..విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న నరేష్ పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.. వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు..విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.

# దోమల నివారణకు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలి

ఇంటి దగ్గర నుంచే శుభ్రత ప్రారంభమవ్వాలి: మున్సిపల్ అధికారులు.



**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** సూర్యాపేట వర్షాకాలం ప్రారంభం కావడంతో దోమల పెరుగుదలతో వ్యాధుల ప్రబలత నివారణకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులు సూచించారు. శుద్ధినీటి నిల్వ, పరిశుభ్రత, శిథిల భవనాల ఖాళీ చేస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సూర్యాపేట: పట్టణంలో దోమల పెరుగుదలతో సంభవించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించేందుకు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ డీఈ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ సూచించారు. బుధవారం స్థానిక 22వ వార్డులో నిర్వహించిన అవగాహన సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రతి ఇంటిలోని కూలర్లు, చెట్ల తొట్టిళ్లు, వాడిన టైర్లలో నీరు నిల్వ కాకుండా చూసుకోవాలని సూచించారు.ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ, దోమలు వృద్ధి చెందకుండా చూడాలని అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ప్రజలు సూచించారు. ఇందులో భాగంగా గృహాలు, వాణిజ్య, వ్యాపార సంస్థల యజమానులు తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అప్పగించాలన్నారు. వీధుల్లో సంచరించే కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పెంపుడు కుక్కలకు మెడకు బెల్ట్లు ధరింపజేయడంతో పాటు అవసరమైన టీకాలు వేయించాలన్నారు.వార్డు లో సరఫరా చేసే మున్సిపల్ నీటి శుద్ధి స్థాయిని టెస్టింగ్ చేసినట్లు తెలిపారు. అలాగే నిరుపేద మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘాలుగా ఏర్పాటు చేయాలని, చిరు వ్యాపారులకు స్ట్రీట్ వెండర్ సంఘాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తీసుకున్నట్లు తెలిపారు. ఇంకా, వ్యాపార సంస్థల నుండి ట్రేడ్ లైసెన్సుల వసూలు కొనసాగుతోందని, శిథిలావస్థలో ఉన్న భవనాలకు నోటీసులు జారీచేస్తున్నామని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ.ఇ.తిరుమలయ్య, జాన్ పాటి నాగయ్య ,ఏశబోయిన శ్రీను,టీఎంసీ శ్వేత, సయ్యద్ సమ్మి ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్,యాదగిరి,వార్డు అధికారి గండి కోట వెంకట్, తదితరులు పాల్గొన్నారు

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి



**బోనకల్, అక్షర రేఖ** ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...మంద రాములు(42) తండ్రి వెంకటేశ్వర్లు రోజు మాదిరిగానే కల్లు తీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారడంతో కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు.బాధితుడిని గమనించిన స్థానికులు చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు వారు తెలిపారు,మృతునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు,ఒక కుమారుడు ఉన్నారు. రాములు తాటి ముంజలు అమ్ముతూ జీవనం కొనసాగిస్తున్నాడు, కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు.

## రైతుల అభివృద్ధికి బ్యాంకులు దోహదపడాలి.

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూన్ 25** వేంసూర్ మండలం అడసర్లపాడు, కందుకూరు గ్రామాల్లో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ నూతన బ్రాంచ్ లను ప్రారంభించిన మంత్రి తుమ్మల రైతుల అభివృద్ధికి బ్యాంకులు తమ వంతు సహకారం అందించి దోహదపడాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, బుధవారం వేంసూర్ మండలం అడసర్లపాడు, కందుకూరు గ్రామాల్లో పర్యటించి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ నూతన బ్రాంచిలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి బ్యాంకులు సంపూర్ణ సహకారం అందించాలని అన్నారు. పంట రుణాలతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధికి దోహదపడే విధంగా వ్యవసాయ టర్మ్ రుణాలు, వ్యవసాయ సంబంధిత రంగాల అభివృద్ధికి రుణాలను నిర్దేశించుకున్న లక్ష్యాల ప్రకారం పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన సహకార బ్యాంక్ బ్రాంచీలు స్థానిక రైతాంగానికి మేలు చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే రైతు భరోసా, ధాన్యం కొనుగోలు, బోనస్, పంట నష్ట పరిహారం వంటి వివిధ కార్యక్రమాలను సకాలంలో అంద చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, డిసిసిబి డిజిఎం వేణుగోపాల్ రావు, సర్వేశ్వర్ రావు, ఏజిఎం చందు రావు, మేనేజర్లు నాగలక్ష్మి, రజిత, అలీమ్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కి స్వాగతం పలికిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

శివరాజ్ యాదవ్

**జనగామ జిల్లా/ అక్షర రేఖ) జూన్ :25** జనగామ జిల్లా లో యువజన కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కు విచ్చేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి,మరియు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జి ఖలీద్ హమీద్ విచ్చేసిన సందర్భంలో జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అనంతరం అంబేద్కర్కి పూలమాలలు వేసిన కాంగ్రెస్ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులతో పాటు ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోనాసి క్రాంతి,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెట్యారి కమలాకర్ యాదవ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్, కృష్ణన్ ,జనగామ, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి నియోజకవర్గాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్క సంతోష్ రెడ్డి,విజయ్,రాజేష్ నాయక్, జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్,వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బాస్, సుమన్, బాలరాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు, 13, 14వ వార్డు అధ్యక్షులు స్టాలిన్, అజమ్,



యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు, పవన్, అరవింద్, నాని, భాస్కర్ ,మల్లికార్జున, రాజు తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూన్ 25** పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగరంలోని 4వ డివిజన్ లో సి.సి.రోడ్డు నిర్మాణ పనులకు వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావుపాల్గొన్నారు.ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ అన్నివిధాలా ఖమ్మం నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది. అభివృద్ధి లో తుమ్మల నాగేశ్వరరావు గారు ఖమ్మం నియోజకవర్గన్ని ముందంజలో ఉంచ్చారు.ఇంత అభివృద్ధి కార్యక్రమలను కార్యకర్తలు,నాయకులు ప్రజల్లో కి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది.చరిత్రలో పేదల కోసం పనిచేసిన పార్టీ ఇందిరమ్మ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ నిర్మాణం,బలోపేతం అనేది భవిష్యత్ కార్యాచరణ కు చాలా అవసరం.రానున్న సంస్థాగత ఎన్నికల నేపద్యంలో పార్టీ బలోపేతం,ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని కోరారు.

# కుటీర పరిశ్రమలతో ఆరోగ్య తెలంగాణ

చేతివృత్తులకే చక్కటి భవిష్యత్తు!




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షరేఖ న్యూస్ జూన్ 25** బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్‌లో ఏర్పాటు చేసిన బీసీ కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శనను ప్రారంభించడం ఆనందదాయకం. ఈ ఎగ్జిబిషన్ ద్వారా రాష్ట్రంలోని మట్టి కళాకారులు, వెదురు పనివారు, చేనేత నిపుణులు, నీరా తయారీదారులు, చేపల వంటల కళాకారులు ఇలా అనేకమంది ప్రతిభావంతుల ప్రతిభకి వేదిక ఏర్పడింది. ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా, పర్యావరణహితమైన, ఆరోగ్యానికి మేలు చేసే ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ చేతివృత్తులకు తోడుగా నిలిచే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రతి ఒక్కరు ఈ ప్రదర్శనకు వచ్చి, మన బడుగు బలహీన వర్గాల కళాకారులకు చేయూతనివ్వాలి. వారిని ఆదరించాలి. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్ శ్రీ వాకిటి శ్రీహరి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. ప్రతిభను గుర్తించే ప్రభుత్వం చేతివృత్తులకు భరోసా ఇచ్చే ప్రజా పాలన భట్టి విక్రమార్కమల్లు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు

## కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజా ప్రభుత్వం

ఇది ఇందిరమ్మ రాజ్యం అని, ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యమని మరోసారి మా ప్రభుత్వం రుజువు చేసింది

మహమ్మద్ జావిద్




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూన్ 25** రాజీవ్ గాంధీ విగ్రహం ఎదుట జరిగిన రైతు భరోసా సభను ఉద్దేశించి పిసిసి మెంబర్ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా జమ చేసిందని రైతు భరోసా ద్వారా అందుతున్న నిధులను రైతులు తమ పంటల పెట్టుబడుల కోసం వినియోగించుకొని, మంచి పంటలు పండించుకోవాలని ఆకాంక్షించారు. ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసినప్పటికీ, ఇవన్నీ కనిపించక, విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు మా ప్రభుత్వ రైతు సంక్షేమ కార్యక్రమాలను గుర్తించి, దురుద్దేశంతో చేసే విమర్శలను మానుకొని, రైతులకు మేలు చేసే ఆలోచనలతో ముందుకు రావాలని హితవు పలికారు. రైతుల సంక్షేమమే మాకు తొలి ప్రాధాన్యమని, అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారి నేతృత్వంలో మంత్రివర్గం సమిష్టిగా పనిచేస్తుందని తెలిపారు. రైతుల పట్ల మా ప్రభుత్వ వైఖరి చిత్తశుద్ధి ఏ మాత్రం మారదన్నారు. గతంలో ఎప్పుడూ జరగని విధంగా, ఇచ్చిన మాట ప్రకారం కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా నిధుల పంపిణీ పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం


. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య.
పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ.

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూన్ 25** చింతకాని మండలం వందనం గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం చింతకాని మండలం వందనం గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ స్కూల్ పరిసరాలు, పిల్లల టాయిలెట్స్, వంటగది, పాఠశాల నందు తరగతి గదులు తిరుగుతూ, విద్యా బోధన ప్రక్రియను పరిశీలించారు. పాఠశాలలో మొదటి తరగతి, ఐదవ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయురాలు ఇంగ్లీష్ బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులతో కలెక్టర్ ఇంగ్లీష్ లో మాట్లాడారు. పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కొత్త వర్క్ బుక్స్ లను కలెక్టర్ పంపిణీ చేశారు. నాణ్యమైన విద్యా బోధనతో పాటు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూజీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందిస్తున్నామని తెలిపారు. విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని, తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలలకు పంపుతుంటారని, విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు .



కష్టపడి చదివే విద్యతోనే భవిష్యత్తులో గొప్ప ఉద్యోగాలు సాధించుకోవచ్చు అని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిల్లలకు వడ్డించే మధ్యాహ్న భోజనం అన్నం, కూరలు, కోడిగుడ్డు నాణ్యతను పరిశీలించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## నిరుపేద విదార్థిని, విద్యార్థులకు చేయూతను అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు



**భూక్యా సురేష్ నాయక్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూన్ 25** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగంనగర్ నందు నిరుపేదల కుటుంబాలకు సుమారు పదిహేను కుటుంబాలకు చెందిన విదార్థిని, విద్యార్థులకు తన వంతు సహాయంగా నోట్ బుక్స్, ప్యాడ్లు, పలకలు మరియు కంబాక్స్ కిట్స్ లను అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విదార్థిని, విద్యార్థులకు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు మరియు మన ఎదులాపురం మున్సిపాలిటీ కి మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే వారికి చదువుకోవడానికి విధర్ధిని, విద్యార్థులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య, నాగయ్య, అబ్దుల్, కళ్లెం.శేష్ రెడ్డి, ప్రియాంక, నవీన్, మెఫీ వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకున్న పోలీసు సిబ్బంది



**రఘునాథపల్లి/ అక్షర రేఖ) జు న్ :25** ఇబ్రహీంపూర్ శివారులో ఉన్న కమ్మరి వాగు నుండి పతేషాపూర్ గ్రామానికి చెందిన ఉప్పోజు దామోదర్ తండ్రి పేరు మల్లయ్య అనే వ్యక్తి తన యొక్క ట్రాక్టర్ తో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించుచుండగా బత్తిని కట్టమల్లు ఏఎస్ఐ, మరియు కానిస్టేబుల్ సాయికుమార్, సురేష్,లు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తీసుకొని రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. అలాగే ఎవరైనా వ్యక్తులు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేసినట్లయితే కేసు నమోదు చేసి సంబంధిత అధికారులకు అప్పగించడం జరుగుతుంది అని అన్నారు రఘునాథపల్లి ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్

# ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలి.

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూన్ 25** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం లోని గిడ్డంగుల సంస్థ ఆవరణలో జరుగుతున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.. నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడకుండా సీసీ రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు.. మంచిగా లెవెల్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు.. అనంతరం గోడౌన్ లో ఉన్న సన్న బియ్యం నిల్వలను పరిశీలించారు..ఈ సన్న బియ్యం రక్షణ,భద్రతక తదితర అంశాలను ఏర్పాట్లును క్షేత్ర స్థాయిలో వారు క్షుణ్ణంగా



పరిశీలించారు.. గోడౌన్ లలో నిర్లక్ష్యానికి, అవినీతి కి సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు..

## డ్రగ్ రహిత సూర్యాపేట గా మారుద్దాం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..

మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దు ఎస్పి నరసింహ.
అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా, వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించే వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్లోని సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోలు దిగిన కలెక్టర్ ఎస్పీ.




**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** జిల్లా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా అవగాహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్ రహిత సూర్యాపేట లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలిసికట్టుగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ అన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా పోలీస్ శాఖ చేస్తున్న కృషి అభినందనీయమని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఏం ఏంటి డ్రగ్ సోల్జర్స్" అనే సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్, ఎస్పీ మరియు ఇతర అధికారులు సిబ్బంది ఫోటోలు దిగారు. ప్రతి అధికారి సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటో దిగి మాధ్యమాలలో యువతకు అవగాహన కలిగేలా పెట్టాలని విస్తృత ప్రచారం లో అందరూ పాల్గొనాలని కలెక్టర్, ఎస్పీ కోరారు. రేపు 26-6-2025 ఉదయం జరగబోయే ర్యాలీలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

కోలా లక్ష్మీనారాయణ
సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ
ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూన్ 25** కామేపల్లి మండలంలో రైతాంగం అనేక సమస్యలతో ఉన్నారని రైతాంగ సమస్యలు పరిష్కరించాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కామేపల్లి తహసీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ కామేపల్లి తాసిల్దార్ తో మాట్లాడుతూరైతాంగ సమస్యలు మండలంలో విపరీతంగా ఉన్నాయన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, నకిలీ పురుగుమందుల పట్ల అధికార యంత్రాంగం నిత్యం తనిఖీలు నిర్వహించాలన్నారు. అనేక రకాల నాసిరకం విత్తనాలు అమాయకులైన పేద ప్రజలను, రైతాంగాన్ని మోసం చేయడానికి ప్రైవేట్ కంపెనీలు దొడ్డి దారిన అమ్మకాలు చేస్తున్నారన్నారు. నకిలీ విత్తనాలు సరిగా మొలకెత్తక రెండుసార్లు, మూడుసార్లు విత్తనాలు పెట్టేటువంటి పరిస్థితి రైతులు ఎదుర్కొంటున్నారన్నారు. దీనిపట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా అందించిన రైతు వ్యవసాయ పెట్టుబడి డబ్బులు బ్యాంకులవాళ్లు పాత రుణాలకే జమ చేసుకొని రైతాంగానికి ఇవ్వడం లేదన్నారు. ఆ డబ్బులను వెంటనే రైతాంగానికి ఇవ్వాలని, పాత రుణాలను మాఫీ చేయాలని బ్యాంకుల వాళ్ళు కొత్త రుణాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. గత సీజన్లో 4 ఎకరాల లోపు పంట పెట్టుబడి సహాయం వచ్చింది. నాలుగు ఎకరాలు పైబడిన రైతాంగానికి ఇంతవరకు రాలేదు. వాటిని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. రైతాంగం వ్యవసాయ భూములకు వెళ్లాలంటే రోడ్డు సౌకర్యాలు లేక ఇబ్బంది



పడుతున్నారు. ముఖ్యంగా ముచ్చర్ల గ్రామంలో కోమటికుంట, కట్టు వరకు వెళ్లే రైతులు రహదారి సౌకర్యం లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారన్నారు. కామేపల్లి మండలంలో సాగునీరు, తాగునీరు లేక వర్షాధారంగా సేద్యం చేస్తున్న రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీతారామ ప్రాజెక్టు నీరు సాగర్ కాలువ ఆయకట్టు ప్రాంతాలకే తరలించకపోవడం దుర్మార్గమన్నారు. వెంటనే సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీళ్లు కామేపల్లి మండలంలో అన్ని గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతాంగం విత్తనాలు మొలకెత్తక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతాంగానికి పత్తి, మిర్చి, వరి మేలు రకమైన విత్తనాలను ప్రభుత్వమే ఉచితంగా అందించాలన్నారు. బ్యాంకులలో ఉన్న పాత రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను మంజూరు చేయాలన్నారు. భూభారతి చట్టం ద్వారా రైతు సదస్సులు నిర్వహించిన ప్రభుత్వం సాదాబైనమా ద్వారా పట్టాదారు పాసుపుస్తకాలు లేని పేదలందరికీ, రైతులందరికీ పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కామేపల్లి మండల నాయకులు ఆంగోతులాలు, సోమనబోయిన ఉపేందర్, కోలా అప్పారావు, గుగులోతు భీమ్ సింగ్, ఆంగోతు చిన్నా, జర్పుల సామ్యా తదితరులు పాల్గొన్నారు. విప్లవాభివందనాలతో కోలా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కామేపల్లి మండల నాయకులు

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

లయన్స్ క్లబ్ గవర్నర్ వెంకటేశ్వరరావు

**రాయికల్: (అక్షర రేఖ )పట్టణంలోని** విస్డం హై స్కూల్ లో జరిగిన మోటివేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ గవర్నర్ ఎన్ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాకారానికి ప్రణాళిక బద్ధంగా చదివి క్రమశిక్షణతో ముందుకెళ్లాలని సూచించారు.



నర్సరీ నుండి 5వ తరగతి వరకు ఈ విద్యా సంవత్సరం నుండి నిర్వహింపబడే స్మార్ట్ క్లాస్ రూమ్స్ ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు నిర్వహించే ఐఐటి, నీట్,జేఈఈ మెయిన్స్ ఫౌండేషన్ కోర్సులను ఖచ్చితంగా ఏకాగ్రతతో నేర్చుకోవాలని లేకపోతే పోటీ ప్రపంచంలో నిలవలేమని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ చైల్డ్ ఉమెన్ శాఖ మంత్రి సీతక్కకు ఆర్ పి ల సమస్యలను పరిష్కరించాలంటూ వినతిపత్రం అందజేసిన ఆర్ పి లు

అన్నపర్తి రాణి



**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** తెలంగాణ పట్టణ పేదరిక నిర్మూలన సంఘం మెప్మా సంస్థ లో పనిచేస్తున్న ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సూర్యాపేట ఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షురాలు అన్నపర్తి రాణి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివాసి శిక్షణ తరగతులకు హాజరైన పంచాయతీరాజ్ చైల్డ్ ఉమెన్ శాఖామంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి ఆర్పీల సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు ఆర్పీల సుమారుగా 6 వేల మంది ఆర్పీలుగా పని చేస్తున్నారని ప్రభుత్వం వారికి నెలకిఆరువేల రూపాయలు నెలకు జీతం అందిస్తున్నారని ఇప్పుడున్న పరిస్థితుల్లో 6000 రూపాయలతో కుటుంబం గడవాలంటే ఆర్పీల చాలీచాలని జీవితాలతో అరకొర పరిస్థితి నిర్వహిస్తున్న ఆర్పీల కుటుంబ జీవనం సాగాలంటే ఎంతో గండంగా ఉందని వారు మంత్రి సీతక్కకు మొరపెట్టుకున్నారు అదేవిధంగా ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆర్పి లకు హెల్త్ కార్డులు పే స్కేలు 18 వేల రూపాయలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖలో ఇంద్ర మహిళ నిర్మాణంలో నిరుపేదలైన ఆర్పి లను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని మంత్రి సీతక్కను కోరారు ఈ కార్యక్రమంలో ఆర్పీలు మంత్రాల పద్మ, గోనే విజయమ్మ,రహేన, కప్పల పద్మ,ఎస్ కే మీరా, పల్స విజయ,తదితరులు పాల్గొన్నారు

# విద్య ఉద్యోగ రంగాల్లో మాదిగలు వర్గీకరణ ఫలాలు పొందాలి

: టైగర్ జంగయ్యలి

**ఆత్మకూర్ అక్షర రేఖ న్యూస్ జూన్ 26** ఏవిద్యా ఉద్యోగ రంగాల్లో వర్గీకరణ ఫలాలు పొందేలా మాదిగ విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకోవాలని మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ఇంచార్జ్ టైగర్ జంగయ్య అన్నారు. మండలంలోని స్థానిక అతిథి గృహంలో మండల అధ్యక్షుడు శ్రీనివాసులు ఎం ఎస్ పి వనపర్తి జిల్లా కన్వీనర్ అజ్జపాగ లక్ష్మణ్ వారి ఆధ్వర్యంలో



బుధవారం ఉమ్మడి మండలాల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ఇన్చార్జ్ టైగర్ జంగయ్య హాజరై మాట్లాడారు. 30 ఏళ్ల మాదిగ హక్కుల పోరాట సమితి ఉద్యమ చరిత్రను కమిటీ ఆవశ్యకతను ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు మాదిగ కర్తవ్యాన్ని కళ్ళకు కట్టినట్లు వివరించారు. ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జులై 7న జెండా కట్ట నిర్మాణం చేసుకొని జులై 31న ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామ గ్రామాన జరుపుకోవాలని తెలిపారు. సమాజంలో వెనుకబాటుకు గురైన మాదిగలను ముందుండి నడిపించిన నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు ఆయన చేసిన సేవలకు అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అవార్డు పొందడం మాదిగ జాతికి గర్వకారణం అని అన్నారు.భవిష్యత్తులో ఆయన తీసుకున్న నిర్ణయాలకు ఆలోచనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోంబాబు ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరశురాముడు ఎమ్మార్పీ ఎస్ మదనాపురం మండలం ఇన్చార్జ్ మాసన్న, అమరచింత మండల అధ్యక్షులు కర్ని వెంకటేష్ అరుణ్ కుమార్ వి హెచ్ పి ఎస్ నాయకులు శ్యామ్ కుమార్ కురుమన్న వెంకటయ్య నాయక్ బాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## భావన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన



ముసి పట్ల నాగమౌళి

**రఘునాథపల్లి / అక్షర రేఖ)జూన్ 15:**గోవర్ధనగిరి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది దీంట్లో అధ్యక్షునిగా ముసిపట్ల నాగమౌళి, మాట్లాడుతూ కార్మికులకు అండగా ఉంటూ కార్మికుల పక్షాన ఎలాంటి సమస్యలు ఉన్న ముందు ఉండి కార్మికుల కోసం పోరాడుతానని నాకు ఇచ్చినటువంటి అధ్యక్ష పదవికి న్యాయం చేస్తానని కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు ఉపాధ్యక్షులు చెరుకు ఉప్పలయ్య, కార్యదర్శి ఎడ్ల రాజు, సహాయ కార్యదర్శి వల్లపు రాజు, ఆర్గనెంజర్ ముప్పిడి కృష్ణ,సలహాదారులు ముసిపట్ల నారాయణ,కొన్నే మల్లయ్య, మునిగలయాదగిరి, మునిగల

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: aksharарekhadaily@gmail.com